


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


పెంచిన గ్యాస్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 161 పేజీలు - 08 వెల - 05/- బుధవారం 10-06-2026


# ఏపీ ఈజ్ బ్యాక్-దేశవ్యాప్త చర్చగా మారిన నాయుడు గిరీ

● రాష్ట్రానికి వరదలా పెట్టుబడులు... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎంఓయూల ఛేజింగ్ ● రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిన 800 కంపెనీలులి ● ఎంఓయూల అమలును నిరంతరం పర్యవేక్షిస్తోన్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్



-ఎంఓయూల అమలుకు ప్రత్యేక నోడల్ అధికారులు... జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక బాధ్యతలు

- ప్రాసెస్ లోకి వచ్చిన 68 శాతం ఎంఓయూలు
- పెట్టుబడుల సాకారానికి నిత్యం కేంద్రంతో సంప్రదింపులు
- ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ తో మారుతోన్న ఏపీ ముఖ చిత్రం

అమరావతి, జూన్ 09:లి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ముఖచిత్రం శరవేగంగా మారుతోంది. రెండేళ్లల్లో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి సీఎం చంద్రబాబు పారిశ్రామిక విధానంలో తన స్టైల్ మార్చారు. గతానికి భిన్నంగా వెళ్లడం మొదలు పెట్టారు. 2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ విధానాన్ని అవలంభించింది. ఆ స్పీడుతోనే నాడు కొన్ని కీలక పెట్టుబడులు తెచ్చింది. కియా కార్ల కంపెనీని తెచ్చి ఉమ్మడి అనంతపురం జిల్లా.. ప్రత్యేకించి పెనుకొండ ప్రాంతం రూపు రేఖలు మార్చింది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ నుంచి ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ వైపు కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. దీంట్లో భాగంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి.. భారీ స్థాయిలో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. గత రెండేళ్ల కాలంలో సుమారు 800 కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని కనబరిచాయి. ప్రస్తుతం రెండేళ్ల కాలంలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ఆసక్తి కనబరిస్తే.. వీటి ద్వారా సుమారు 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. వీటిల్లో రూ. 21.64 లక్షల కోట్ల పెట్టుబడులు వివిధ ఎంఓయూల ద్వారానే వస్తున్నాయి. 2025 ఏడాదిలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలతో పాటు... వివిధ వేదికల మీద.. వివిధ సందర్భాల్లో కుదుర్చుకున్న ఒప్పందాలన్నీ కలిపి మొత్తంగా రూ. 21.64 లక్షల కోట్లుగా ఉంటే..

మిగతా 2లో

## జోరు వానను లెక్కచేయని రేవంత్ రెడ్డి.. మహిళా సంఘాలకు బస్సుల పంపిణీ

వర్షంలో తడుస్తూనే వేదికపైకి సీఎం రేవంత్, మంత్రులు

- హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం
- పరేడ్ గ్రౌండ్స్‌లో మహిళా శక్తి సభ
- మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సుల పంపిణీ
- స్వయం సహాయక సంఘాలకు చెక్కులు అందజేత





హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కార్యక్రమాలను కొనసాగించారు. మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'మహిళా శక్తి' మహాసభలో ఆయన పాల్గొన్నారు. కుండపోత వర్షంలోనూ తన సహచర మంత్రులతో కలిసి వేదికపైకి చేరుకున్న ముఖ్యమంత్రి, మహిళా స్వయం సహాయక సంఘాల కోసం కేటాయించిన 553 కొత్త ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు.సభ జరుగుతున్న సమయంలో నగరంలో భారీ వర్షం కురిసింది. అయినప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు

మిగతాది 2లో

## దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి

: రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్




- అభద్రతా భావంతో రేవంత్ వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్న కిషన్ రెడ్డి
- రాష్ట్ర అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులపై చర్చకు రావాలని సవాల్
- ఒక్క ప్రాజెక్టును అడ్డుకున్నట్టు నిరూపించినా రాజీనామా చేస్తానన్న కిషన్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై, కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... అహంకారం, అభద్రతా భావం, తీవ్ర నిరాశతోనే రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలకు, తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. "కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందంటే అది రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీల దయాదాక్షిణ్యాల వల్లేమీ కాదు. నేను అంబర్‌పేట్, సికింద్రాబాద్ ప్రజల ఆశీస్సులతో ఢిల్లీకి వెళ్లాను.

## వర్జీనియా పొగాకు రైతులు, కంపెనీల సమన్వయంతోనే మార్కెట్‌కు స్థిరత్వం

- కొనుగోళ్లు వేగవంతం చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ.. కేంద్ర ప్రభుత్వంతో విస్తృత చర్చలు



● ఎగుమతిదారులకు వడ్డీ రాయితీ పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్రం ● రోజువారీ కొనుగోళ్లు 150 బేళ్ల నుంచి 700 బేళ్లకు పెరుగుదల... త్వరలో 1200 బేళ్ల లక్ష్యం ● రైతులు అన్ని గ్రేడ్ల పొగాకును ఒకేసారి మార్కెట్‌కు తీసుకురావాలి: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, జూన్ 09: వర్జీనియా పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి సమన్వయంతో పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

మిగతాది 2లో

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు



- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం బాధాకరమన్న బొత్స
- బాధితులు కోరుతున్న పరిహారం ఇవ్వాలని వ్యాఖ్య
- మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్

విశాఖ స్టీల్ ప్లాంట్ ఘోర ప్రమాదంలో గాయపడి కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, కేకే రాజులతో కూడిన బృందం పరామర్శించింది.

మిగతాది 2లో

## పట్టణాల్లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాల అభివృద్ధికి ప్రాధాన్యం

- మూడేళ్లలో మౌలిక వసతుల కల్పనకు భారీ ప్రణాళికలు

- డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు రూ.29 వేల కోట్ల ప్రణాళికలి
- మున్సిపాటీల్లో చేసే పనుల్లో ప్రజా ధనం వృదా కాకూడదులి
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణలి




రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు.

స్థానిక మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో హడ్కో ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కెపాసిటీ బిల్డింగ్ రెండు రోజుల వర్క్ షాపులో భాగంగా తొలి రోజు వర్క్ షాపును పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రారంభించారు. లిఈ సందర్భంగా మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ..లి రాబోయే మూడేళ్లలో ప్రజల ప్రాథమిక అవసరాలైన

మిగతాది 2లో

## మేము 18 గంటలు కష్టపడుతుంటే..హరీష్ రావు అబద్ధాలు చెబుతున్నారు

● రాష్ట్ర కేబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తోందన్న భట్టి ● బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దివాలా తీయించిందని మండిపాటు ● తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 76 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి



తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ నాయకులపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరంగల్ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుంటే... హరీష్ రావు మాత్రం అబద్ధాలు ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. "రాష్ట్ర క్యాబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తుంటే.. హరీష్ రావు నిత్యం అబద్ధాలు చెబుతున్నారు" అని భట్టి విమర్శించారు.

మిగతాది 2లో

## పశ్చిమ బెంగాల్‌లో పార్టీలో సంక్షోభం.. తృణమూల్ కాంగ్రెస్ ఏమన్నదంటే?




2

- మమత నాయకత్వాన్ని పొగిడినవారే, ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన
- ఇది అధికారం కోసం చేస్తున్న ద్రోహమని టీఎంసీ చీఫ్ విప్ వ్యాఖ్య
- తృణమూల్ కాంగ్రెస్‌లో తీవ్రమైన అంతర్గత సంక్షోభం

పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుత పరిణామాలపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) స్పందించింది. టీఎంసీ చీఫ్ విప్‌గా నియమితులైన కల్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ, గతంలో మమతా బెనర్జీ

## చాట్‌జీపీటీలో మీ ప్రశ్నకు..?

- చాట్‌జీపీటీ కోసం రోజూ 148 మిలియన్ లీటర్ల నీటి వినియోగం
- ఏఐ సర్వర్లను చల్లబరచడానికే ఈ భారీ నీటి అవసరం
- ఒక చిన్న సమాధానం ఇవ్వడానికే ఒక వాటర్ బాటిల్ అంత నీరు ఖర్చు
- డేటా సెంటర్ల వల్ల నీటి కొరత ఏర్పడుతోందని నిపుణుల ఆందోళన
- టెక్ ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యంపై చర్చ

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతున్నప్పటికీ, దాని వెనుక పెను పర్యావరణ ముప్పు పొంచి ఉందని పలు నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా, చాట్‌జీపీటీ వంటి 'ఏఐ' సాధనాలు పనిచేయడానికి అవసరమైన డేటా సెంటర్లు ప్రతిరోజూ కోట్ల లీటర్ల మంచినీటిని వినియోగిస్తున్నాయి. తాజా అంచనాల ప్రకారం, కేవలం చాట్‌జీపీటీ నిర్వహణ కోసమే రోజుకు సుమారు 148 మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతోంది. ఒక చిన్న సమాధానం ఇవ్వడానికే ఒక వాటర్ బాటిల్ అంత నీరు ఖర్చవుతుంది. 'ఏఐ' అప్లికేషన్లు పనిచేసే క్రమంలో వాటి సర్వర్లు విపరీతమైన ఉష్ణాన్ని విడుదల చేస్తాయి.

# ఏపీ ఈజ్ బ్యాక్-దేశవ్యాప్త చర్చగా మారిన నాయుడు గిరీ

రూ. 21.64 లక్షల కోట్ల పెట్టుబడులు వివిధ ఎంఓయూల ద్వారానే వస్తున్నాయి. 2025 ఏడాదిలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలతో పాటు... వివిధ వేదికల మీద.. వివిధ సందర్భాల్లో కుదుర్చుకున్న ఒప్పందాలన్నీ కలిపి మొత్తంగా రూ. 21.64 లక్షల కోట్లుగా ఉంటే.. వీటి ద్వారా 21.20 లక్షల ఉద్యోగాలు రానున్నాయి.

**రికార్డు స్థాయిలో పెట్టుబడులు... పర్ఫెక్ట్ మానిటరింగ్**

"ఆంధ్రప్రదేశ్ ఈజ్ బ్యాక్" అనే నినాదం ఇప్పుడు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం వైపు చూడటానికే భయపడి, పెట్టుబడులు వెనక్కి తీసుకుని పారిపోయిన కంపెనీలు... నేడు ఏపీ వైపు క్యూ కడుతున్నాయి. ఎంఓయూలు కుదుర్చుకోవడం.. ఆ తర్వాత వాటిని పక్కన పెట్టేయడమనేది గతంలో జరిగిన వ్యవహారం. ఆ విధానానికి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది. ఎంఓయూల విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. కుదుర్చుకున్న ఎంఓయూలను నిరంతరం మానిటర్ చేసేందుకు ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా... కుదిరిన ప్రతి ఒప్పందాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, కంపెనీలు క్షేత్రస్థాయిలోకి వచ్చేలా ప్రభుత్వం చేస్తున్న 'ఛేజింగ్' సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, పారిశ్రామిక శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అంటే ఏమిటో ఏపీ దేశానికి కళ్లకు కట్టినట్టు చూపిస్తోంది. ఫలితంగానే దేశానికి వచ్చిన ఖీణ×ల్లో 25.3 శాతం ఖీణ×లు రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చాయి. పెట్టుబడుల పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం అధికారులకు ప్రత్యేకంగా అప్పగించింది. కేవలం అధికారులుగా కుర్చీలకే పరిమితం కాకుండా... ప్రభుత్వం తరపున మార్కెటింగ్ మేనేజర్లుగా మారి పారిశ్రామికవేత్తల వెంట పడాలి.. వారి సమస్యలను పరిష్కరించి పరిశ్రమలు స్థాపించేలా చూడాలని సీఎం చంద్రబాబు నిరంతరం అధికారులకు నిర్దేశిస్తూ ఉంటారు. ఎంఓయూల అమలుకు మూడు రీజియన్లకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించడంతో పాటు, జిల్లా కలెక్టర్లకు నిర్దిష్టమైన బాధ్యతలు అప్పగించారు. ఎంఓయూల విషయంలో దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా నిరంతరం ఛేజింగ్ చేస్తుండడం వల్లే వల్లే అతి తక్కువ కాలంలోనే కంపెనీలు సాకారమవుతున్నాయి.

**36 రోజుల్లోనే 'ఆమ్కా'.. గూగుల్ కోసం నిబంధనల మార్పు**

పెట్టుబడులు, పరిశ్రమలను గ్రౌండ్ చేసే విషయంలో ప్రభుత్వ వేగానికి, పట్టుదలకు ాావీజూా ప్రాజెక్టే నిలువెత్తు నిదర్శనం. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో అడుగుపెట్టి పనులు ప్రారంభించింది. ఆమ్కా విషయంలోనే కాదు.. ఇదే వేగంతో... కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, ప్రత్యేక ఫోకస్ పెట్టడం ద్వారా దిగ్గజ సంస్థలన్నీ ఏపీ వైపు చూస్తున్నాయి. ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడం కోసం ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చర్చించి.. అవసరమైన మేరకు నిబంధనల్లోనే కీలక మార్పులు చేసేందుకు అంగీకరించేలా కేంద్రాన్ని ఒప్పించారు. అలాగే ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా స్లర్రీ పైప్ లైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని సీఎం చంద్రబాబు ఒప్పించగలిగారు. ఈ విధంగా ఏపీలో పారిశ్రామికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిత్యం సంప్రదింపులు జరుపుతూనే ఉంది. తద్వారా ఏపీకి మరిన్ని పెట్టుబడులు వచ్చేందుకు.. కంపెనీలు ఎస్టాబ్లిష్ చేసేందుకు మార్గాన్ని కల్పిస్తోంది. ఏపీకి పోరుగునున్న రాష్ట్రాలను కాదని ఏపీకి కంపెనీలు క్యూ కట్టడం ఆయా రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో పెట్టుబడుల విషయంలో నాయుడు గిరీ అంటూ జాతీయ పత్రికల్లో వచ్చిన కథనాలు ఆయా రాష్ట్రాల్లో చర్చకు దారి తీస్తున్నాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ తమిళనాడును కాదని ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడంతో తమిళనాడులో జరిగిన చర్చే దీనికి నిదర్శనం.

**ఎంఓయూల సాకారమిలా...**

గతంలో లక్షల కోట్ల ఎంఓయూలు అంటూ ప్రచారం జరిగి.. క్షేత్రస్థాయిలో రూపాయి పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రూ. 21.64 లక్షల కోట్ల మొత్తం ప్రతిపాదిత పెట్టుబడుల్లో గణనీయమైన పురోగతి కన్పిస్తోంది. ఇప్పటికే ప్రాసెస్ లోకి వచ్చిన ఎంఓయూలు 68.02 శాతంగా ఉన్నాయి... డీపీఆర్ సబ్మిషన్ నుంచి గ్రౌండింగ్ దశ వరకు చేరిన ఎంఓయూలు 60.44 శాతంగా ఉంటే... భూ కేటాయింపులు దశను పూర్తి చేసుకున్న ఎంఓయూలు 21.39 శాతంగా ఉన్నాయి. మొత్తం పెట్టుబడుల్లో అతి తక్కువ కాలంలో మిగిలిన 68 శాతానికి పైగా పెట్టుబడులు ఇప్పటికే ప్రాసెస్ లోకి కీలక పరిణామంగా చెప్పవచ్చు. పెట్టుబడులను ఆకర్షించేలా పాలసీలు రూపొందిస్తూ ముందుకు వెళు ‌ండడంతో ఏపీపై పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం పెరిగింది. అధికారుల్లో జవాబుదారీతనం కూడా పెరగడంతో జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వర్గాల్లో "ఏపీ ఈజ్ బ్యాక్" అనే చర్చ ఇప్పుడు బలంగా వినిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ యువతకు లక్షలాది ఉద్యోగాలు రావడం ఖాయమనే అభిప్రాయం వివిధ వర్గాల్లో వ్యక్తమవుతోంది

# వర్జీనియా పొగాకు రైతులు, కంపెనీల సమన్వయంతోనే మార్కెట్‌కు స్థిరత్వం

రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా, కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం, పొగాకు బోర్డు ఉన్నతాధికారులతో నిరంతర సంప్రదింపుల వలన పొగాకు బోర్డు ఈడీ, చైర్మన్ లకు కేంద్ర ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేయటంతో పొగాకు మార్కెట్ పరిస్థితులు, కొనుగోళ్ల పురోగతి, ఎగుమతుల స్థితిగతులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం పొగాకు బోర్డు చైర్మన్ ఆధ్వర్యంలో రైతులు, కొనుగోలు సంస్థలతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. రైతులు, కంపెనీల అభిప్రాయాలను సమగ్రంగా పరిశీలించి కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతం చేసేలా కార్యాచరణ రూపొందించినట్లు వివరించారు. అదే క్రమంలో పొగాకు బోర్డు చైర్మన్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవ్ తో పాటు సంబంధిత ఉన్నతాధికారులను కలుసుకుని వర్జీనియా పొగాకు రైతుల పరిస్థితిని వివరించినట్లు చెప్పారు. రైతుల సమస్యలపై సానుకూల దృక్పథంతో స్పందించాలని కోరినట్లు వెల్లడించారు.

గత 15 రోజుల క్రితం మార్కెట్‌లో రోజుకు సుమారు 150 బేళ్ల స్థాయిలో మాత్రమే కొనుగోళ్లు జరిగేవని, ప్రభుత్వం తీసుకున్న చర్యలు, రైతులు, కంపెనీల మధ్య సమన్వయంతో ప్రస్తుతం ఇది సగటుగా 700 బేళ్లకు పెరిగిందని మంత్రి తెలిపారు. ఈ ధోరణి కొనసాగితే వచ్చే వారం రోజుల్లో రోజుకు 1000 నుంచి 1200 బేళ్ల వరకు కొనుగోళ్లు చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. కంపెనీలు అవసరమైన గ్రేడ్ల వివరాలను సమావేశంలో తెలియజేశాయని, వాటి ఆధారంగా వారంవారీ కొనుగోలు లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు. రైతులు అన్ని గ్రేడ్లను సమానంగా మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు. అన్ని గ్రేడ్ల సమగ్ర ప్రవాహం ఉంటే కొనుగోళ్లు మరింత సాఫీగా జరుగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అయ్యే పొగాకులో 30 శాతం దేశీయ వినియోగానికి వెళ్లగా, 70 శాతం ఎగుమతులు జరుగుతున్నాయని మంత్రి వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, రవాణా సమస్యలు, షిప్పింగ్ కంటైనర్ల కొరత వంటి కారణాలతో ఎగుమతి రంగం ఒత్తిడిని ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. కంటైనర్ రవాణా ఖర్చు సుమారు 1600 డాలర్ల నుంచి 4000 డాలర్ల వరకు పెరిగినట్లు తెలిపారు. ఈ పరిస్థితుల్లో జీఎస్టీ భారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేశారని మంత్రి చెప్పారు. అలాగే ఎగుమతిదారులకు వడ్డీ రాయితీ (×త్వతీవర్ ాబఎజవత్అశీఅ) కల్పించాలన్న ప్రతిపాదనపై కేంద్రం సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఈ అంశంపై కేంద్ర వాణిజ్య శాఖతో కూడా చర్చలు కొనసాగనున్నాయని తెలిపారు. రైతులు, కంపెనీలు, ఎగుమతిదారులు ఒకే వేదికపై కలిసి పనిచేస్తేనే ప్రస్తుత సవాళ్లను అధిగమించగలమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు

# పట్టణాల్లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాల అభివృద్ధికి ప్రాధాన్యం

హోటల్ లో హడ్కో ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కెపాసిటీ బిల్డింగ్ రెండు రోజుల వర్క్ షాపులో భాగంగా తొలి రోజు వర్క్ షాపును పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రారంభించారు. లిఈ సందర్భంగా మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ..లి రాబోయే మూడేళ్లలో ప్రజల ప్రాథమిక అవసరాలైన ఐదు ప్రధాన అంశాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ (ాశీశ్రీఱస ఈుర్వ మీఱఅష్రవఎవత్), వాడుక నీటి (ఖంవస ఔవతీ) నిర్వహణ, అంతర్గత రోడ్ల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. హడ్కో (నఖణజూ) దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అర్బన్ ఇన్వెస్ట్‌మెంట్ విండో' వర్క్ షాపు వల్ల పట్టణ ప్రాంతాల అభివృద్ధికి హడ్కో అందిస్తున్న సాంకేతిక, ఆర్థిక మార్గదర్శకాలు ఎంతో దోహదపడతాయన్నారు.

రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్ అందించేందుకు రూ.17,394 కోట్ల అంచనాతో ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా అమృత్ 1.0, అమృత్ 2.0, ఖ×ణఖీ, ాా××దీ పథకాల ద్వారా ఇప్పటికే రూ.12,395 కోట్ల విలువైన పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కచ్చా డ్రైన్లను శాశ్వత డ్రైన్లుగా మార్చేందుకు దాదాపు రూ. 29,000 కోట్లు అవసరమవుతాయని తెలిపారు. జనసాంద్రత ఆధారంగా హై, మీడియం, లో డెన్సిటీ ప్రాంతాలుగా విభజించి పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడతలో హై, మీడియం డెన్సిటీ ప్రాంతాల్లో డ్రైనేజీ పనులను రూ. 9,000 కోట్లతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం కేటాయించిన అర్బన్ క్లియరెన్స్ ఫండ్ (ఖజఖీ) లో రాష్ట్రానికి లభించే రూ. 3,600 కోట్లతో పాటు, రాష్ట్ర వాటాగా రూ. 10,800 కోట్లను హడ్కో మరియు ఇతర బ్యాంకుల ద్వారా సమీకరించేందుకు 72 మున్సిపాలిటీలకు రీపేమెంట్ సామర్థ్యం ఉందన్నారు. మిగిలిన మున్సిపాలిటీల్లో రూ. 5,000 కోట్ల విలువైన పనులను 'యాన్యుటీ మోడల్' ద్వారా చేపట్టేందుకు ఆర్థిక శాఖ అనుమతి లభించినట్లు వెల్లడించారు.

ప్రజాప్రతినిధుల ఒత్తిళ్ల కారణంగా అవసరం లేకుండా మంచి రోడ్లు, డ్రైన్లను తొలగించి కొత్త నిర్మాణాలు చేపట్టవద్దని ఇంజనీర్లు, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. నిజంగా అవసరమైన ప్రాంతాల్లో మాత్రమే పనులు చేపట్టాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్లు పట్టణాల్లోని డ్రైన్లలో పూడికతీత (సిల్ట్ క్లియరెన్స్) పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రానికి ఈ నెలలోనే కేంద్రం నుంచి రూ. 3,600 కోట్ల నిధులు రానున్న నేపథ్యంలో, రాబోయే మూడు నెలల్లో అన్ని డీపీఆర్‌లు (ఔూ=ం) సిద్ధం చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు.

లిహడ్కో (నఖణజూ) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ కుల శ్రేష్ఠ మాట్లాడుతూ..లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయ సగటు కంటే వేగవంతమైన ఆర్థిక వృద్ధి రేటుతో దూసుకుపోతోందని ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు రాకముందే ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ ప్రణాళికలు, ప్రాజెక్టులపై ఉన్నత స్థాయి అవగాహన ఉండటం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి నారాయణ సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం ఈ నిధులను అందిపుచ్చుకోవడంలో ముందంజలో ఉందన్నారు. హడ్కో కేవలం రుణాలందించే సంస్థ మాత్రమే కాదని, ప్రాజెక్టుల గుర్తింపు, రూపకల్పన నుండి పీపీపీ (ూూూ) భాగస్వామ్యాల పర్యవేక్షణ వరకు ప్రతి దశలోనూ ఆంధ్రప్రదేశ్‌కు ఒక నమ్మకమైన అభివృద్ధి భాగస్వామిగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

రాష్ట్రానికి ఉన్న సుదీర్ఘ తీరప్రాంతం, వ్యవసాయం, ఆక్వా రంగాల బలాలను వాడుకుంటూనే.. భవిష్యత్తు అవసరాల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), క్వాంటమ్ వ్యాలీ, డిఫెన్స్, ఏరోస్పేస్ వంటి అత్యాధునిక రంగాలలో ప్రాజెక్టులు చేపట్టాలని పట్టణ స్థానిక సంస్థలకు (ఖూదీం) పిలుపునిచ్చామన్నారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వం 25% గ్రాంట్ అందిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతు వాటాను ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

అమరావతి నగరం రూపుదిద్దుకుంటున్న తీరును అభినందిస్తూ.. నిరంతరం శ్రమిస్తూ, వాణిజ్య విలువలను, నిబంధనలను బ్యాలెన్స్ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ రాష్ట్రాన్ని సుస్థిర ప్రగతి వైపు నడిపిస్తున్నారని హడ్కో (నఖణజూ) మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ కుల శ్రేష్ఠ కొనియాడారు.

లిపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ (వీూఖణ) ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ...లి రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల వేగవంత అభివృద్ధికి మున్సిపాలిటీలు ఆర్థికంగా బలోపేతం కావాలని, అందుకోసం ప్రణాళికాబద్ధమైన 'బ్యాంకబుల్ ప్రాజెక్టుల' (దీుఅఖఎశ్రీవ ూతీశీయవష్ం) రూపకల్పన అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు. ప్రస్తుతం పట్టణ జనాభా 45-50% కి చేరిందని, ఇంతటి భారీ జనాభాకు తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి వసతులు కల్పించాలంటే మున్సిపాలిటీల సొంత ఆదాయం సరిపోదన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్' (25% గ్రాంట్) పొందాలన్నా, మిగిలిన నిధులను మార్కెట్ లేదా బ్యాంకుల నుండి సేకరించాల్సి ఉంటుందని, అందుకే ఆర్థిక సంస్థలు నమ్మేలా డీపీఆర్ (ఔూ=) లు తయారు చేయడంపై అధికారులు పట్టు సాధించాలన్నారు.

మున్సిపాలిటీలను లేదా మున్సిపల్ సేవలను ప్రైవేట్ పరం చేస్తున్నారంటూ వస్తున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ శాఖలో రూ. 15,800 కోట్ల విలువైన మౌలిక వసతుల పనులను (అమృత్, స్వచ్ఛ భారత్, ఖ×ణఖీ కింద ఆగిపోయిన పాత పనులతో కలిపి) పునరుద్ధరించి, వేగంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో ప్రతి ఇంటికీ తాగునీరు, డ్రైనేజీ వంటి వసతులు నూరు శాతం (100% )కల్పన, నిధుల సేకరణకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ పేర్కొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు

బాధితులను వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, కేకే రాజులతో కూడిన బృందం పరామర్శించింది. అనంతరం మీడియాతో బొత్స మాట్లాడుతూ... ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. బాధితులు కోరుతున్న పరిహారం గొంతెమ్మ కోరిక కాదని, ప్రభుత్వం వారి డిమాండ్లను తక్షణమే అంగీకరించాలని చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి స్టీల్‌ప్లాంట్‌ను తమ తాబేదార్లకు కట్టబెట్టేందుకు, ప్రైవేటీకరణ చేసేందుకే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఈ కుట్రల వల్లే ప్లాంట్‌లో వరుస ప్రమాదాలు జరుగుతూ కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ నుంచి సమర్థులైన, అనుభవజ్ఞులైన అధికారులను దొడ్డిదారిన బదిలీ చేయడం వల్లే ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుందని బొత్స విమర్శించారు. ఇప్పటికే దాదాపు 10 వేల మంది శాశ్వత, కాంట్రాక్ట్ ఉద్యోగులను అన్యాయంగా తొలగించారని, ఇకనైనా బలవంతపు వీఆర్ఎస్ చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 'ఎల్జీ పాలిమర్స్' తరహాలో కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని, ఈ విషయంలో వైసీపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు. అలాగే, బాధితులను పరామర్శించేందుకు జగన్ రేపు విశాఖలో పర్యటిస్తారని వెల్లడించారు.

# దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి

నేను అంబర్‌పేట్, సికింద్రాబాద్ ప్రజల ఆశీస్సులతో ఢిల్లీకి వెళ్లాను. రేవంత్ రెడ్డికి సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు. తెలంగాణ ప్రజలకు, నా నియోజకవర్గానికి, నా పార్టీకి మాత్రమే నేను జవాబుదారీని" అని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. "రేవంత్ రెడ్డికి దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి. ప్రెస్ క్లబ్ అయినా సరే లేదా అమరవీరుల స్తూపం ముందైనా సరే నేను చర్చకు సిద్ధం" అని ప్రకటించారు. తాను తెలంగాణకు రావాల్సిన ఏ ఒక్క ప్రాజెక్టునైనా అడ్డుకున్నానని నిరూపిస్తే తక్షణమే రాజీనామా చేస్తానని, దీనిపై సీనియర్ జర్నలిస్టులతో ఒక కమిటీని వేసి విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు, మెట్రో ఫేజ్-2 పై సీఎం చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. తుమ్మిడిహట్టి అపాయింట్‌మెంట్ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ఆధారాలు లేని ఆరోపణలు మానేసి, పద్ధతిగా అధికారికంగా అపాయింట్‌మెంట్ కోరాలని సూచించారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ అవినీతి, తప్పుడు నిర్వహణతో మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేశాయని కిషన్ రెడ్డి విమర్శించారు.ద

# జోరు వానను లెక్కచేయని రేవంత్ రెడ్డి.. మహిళా సంఘాలకు బస్సుల పంపిణీ

వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆయన జెండా ఊపి బస్సులను లాంఛనంగా ప్రారంభించడంతో పాటు స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన హైర్ ఛార్జీల చెక్కులను పంపిణీ చేశారు. 'ఇందిరా మహిళా శక్తి' వంటి వినూత్న పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక అండగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పథకంలో భాగంగా మహిళా సంఘాలు కొనుగోలు చేసిన బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు (టీఎస్ఆర్టీసీ) లీజు ప్రాతిపదికన అందజేస్తారు.

# మేము 18 గంటలు

## కష్టపడుతుంటే.. హరీష్ రావు అబద్ధాలు చెబుతున్నారు

పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుని, దివాలా తీయించిందని ఆయన ఆరోపించారు. మరి నాడు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సన్నబియ్యం ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వ విజయాలను ఆయన పంచుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే 76,000 ప్రభుత్వ ఉద్యోగాలు అందించిందని, రైతులకు అండగా నిలుస్తూ తడిసిన, దెబ్బతిన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తోందని తెలిపారు. అలాగే రుణమాఫీ పథకాన్ని నిలకడగా అమలు చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన దేవాదుల ప్రాజెక్టును తాము వేగవంతం చేశామన్నారు. గత ప్రభుత్వం డిస్కమ్‌లకు బకాయిలు పెట్టడం వల్లే విద్యుత్ సమస్యలు వచ్చాయని, తాము ఆ బకాయిలను చెల్లిస్తూ విద్యుత్ సరఫరాను మెరుగుపరిచామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని చెప్పారు. రఘునాథపల్లిలో 230 కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.

# పశ్చిమ బెంగాల్‌లో పార్టీలో సంక్షోభం.. తృణమూల్ కాంగ్రెస్ ఏమన్నదంటే?

స్పందించింది. టీఎంసీ చీఫ్ విప్‌గా నియమితులైన కల్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ, గతంలో మమతా బెనర్జీ నాయకత్వాన్ని ఆకాశానికెత్తిన వారే, ఇప్పుడు పార్టీ అధికారంలో లేదనే సాకుతో విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇది కేవలం అధికారం కోసం చేస్తున్న ద్రోహమని ఆయన ధ్వజమెత్తారు. పశ్చిమ బెంగాల్‌లో అధికారం కోల్పోయిన తృణమూల్ కాంగ్రెస్ ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ నాయకత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన సుమారు 20 మంది లోక్‌సభ ఎంపీలు, పార్లమెంటులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తమను ప్రత్యేక వర్గంగా గుర్తించాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాసినట్లు రెబల్ ఎంపీ కకోలీ ఘోష్ దస్తిదార్ ప్రకటించారు. రాష్ట్రంలో 15 ఏళ్ల టీఎంసీ పాలనకు తెరదించుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ ఓటమి అనంతరం పార్టీలో అసమ్మతి జ్వాలలు మిన్నంటాయి. ఇప్పటికే 58 మంది టీఎంసీ ఎమ్మెల్యేలు పార్టీ అధికారిక శాసనసభాపక్ష నేత అభ్యర్థిని కాదని, బహిష్కరణకు గురైన నేతకు మద్దతు తెలపడం గమనార్హం. తాజాగా ఈ సంక్షోభం పార్లమెంటుకు సైతం పాకింది. పార్టీలో పెరుగుతున్న అవినీతి, సీనియర్ నేతలను విస్మరించడం, మమత కుటుంబ సభ్యుల ఆధిపత్యమే ఈ తిరుగుబాటుకు ప్రధాన కారణాలని అసమ్మతి నేతలు ఆరోపిస్తున్నారు. పలువురు రెబల్ ఎంపీలు ఇప్పటికే కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్, బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారితో సమావేశమయ్యారు.

# చాట్‌జీపీటీలో మీ ప్రశ్నకు..

కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం పరిశోధకులు 2023లో చేపట్టిన అధ్యయనం ప్రకారం, చాట్‌జీపీటీలో 5 నుంచి 50 ప్రశ్నలకు సుమారు 100 పదాలలో సమాధానం పొందడానికి దాదాపు 519 మిల్లీలీటర్ల నీరు ఖర్చవుతోందని వెల్లడైంది. పెరుగుతున్న ఆందోళనలు అమెరికాలో ఒక్క 2023లోనే డేటా సెంటర్లు 17 బిలియన్ గ్యాలన్ల నీటిని వినియోగించాయి. కొన్ని భారీ డేటా సెంటర్లు రోజుకు 5 మిలియన్ గ్యాలన్ల నీటిని వాడుతున్నాయి. ఇది ఒక చిన్న పట్టణం నీటి అవసరాలతో సమానం. 2030 నాటికి 'ఏఐ' సంబంధిత నీటి వినియోగం ట్రిలియన్ల లీటర్లకు చేరవచ్చని ఐక్యరాజ్యసమితి నివేదిక హెచ్చరించింది. ఈ ప్రభావం క్షేత్రస్థాయిలో ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తోంది. అమెరికాలోని పలు రాష్ట్రాల్లో వ్యవసాయ అవసరాలను కాదని డేటా సెంటర్లకు ప్రాధాన్యత ఇవ్వడంపై రైతులు, స్థానికుల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. దీనిపై స్పందించిన టెక్ సంస్థలు, తాము నీటిని ఆదా చేసే అధునాతన కూలింగ్ టెక్నాలజీలను అభివృద్ధి చేస్తున్నామని, 'వాటర్ పాజిటివ్' లక్ష్యంతో పనిచేస్తున్నామని చెబుతున్నాయి. అయితే, అసలు

## ఫెర్టిలైజర్ మరియు పెస్టిసైడ్ డీలర్ల తో సమావేశం



దొర్నిపాడు జూన్ 9 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు వ్యవసాయ అధికారి కార్యాలయం లో మంగళవారం మండల వ్యవసాయ అధికారిని ప్రమీల ఆధ్వర్యంలోకోయిలకుంట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ సుధాకర్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు స్టాక్ బుక్ లు ,బిల్లు బుక్ లు ఎప్పటికపుడు అప్డేట్ చేసుకోవాలని, యూరియా మరియు ఞాా ఖజూఖఆఎం ఖజూజూ శ్రీశీ మాత్రమే సేల్ రికార్డు చేయాలని అట్లు చేయకుండా రైతులకు విక్రయించినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రైతులు కూడా కచ్చితంగా కొనుగోలు బిల్లులు పొందాలని తెలిపారు. దొర్నిపాడు మండల వ్యవసాయ అధికారి శ్రీమతి ప్రమీలుఖజూఖఆఎం ఖజూజూవాడకం పై డీలర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ ఖరీఫ్ సీజన్ కు అవసరమైన ఎరువులుఋతీఎటవఎ వద్ద అందుబాటులో ఉన్నాయని ,రైతులు ఆందోళన చెందనవసరం లేదని, రైతులు కూడా అవసరమైన మేరకు మాత్రమేకొనుగోలుచేసుకోవాలని అన్నారు, వచ్చే సీజన్ కుఇప్పుడే కొనుగోలు చేయవద్దని తెలిపారు. మండలానికి అవసరమైన ఎరువులు తెప్పిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో మండల పరిధి లో గల ఫెర్టిలైజర్ మరియు పెస్టిసైడ్ డీలర్లు వ్యవసాయ సిబ్బందిహాజరయ్యారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకువీల్ చైర్స్, వినికిడిపరికరాలు, కిట్లు పంపిణీ



దొర్నిపాడు జూన్ 9 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని చాకరాజువేముల, గుండుపాపల దొర్నిపాడు, గ్రామాలలో ప్రత్యేక అవసరాలుగలపిల్లలకు ఞాా సమగ్రశిక్ష వారుసరఫరా చేసిన వీల్ చైర్స్ ముగ్గురికి,ఞవీ కిట్లు ఐదుగురికి,వినికిడి పరికరాలు నలుగురికి మంగళవారం ఎంఈఓ లుమనోహర్ రెడ్డి, రామచంద్రయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లకే పరిమితమైన,వినికిడి లోపాలుఉన్న పిల్లలనుభవితటీం గ్రామాలలో పర్యటించి ఇలాంటిపిల్లలనుగుర్తిస్తుందన్నారు వీరికి ప్రభుత్వం మంజూరు చేసిన పరికరాలను పంపిణీ చేస్తున్నామన్నారు,కార్యక్రమంలో పిల్లలు,వారి తల్లిదండ్రులు,భవిత ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## పల్లె వెలుగు వార్తకు స్పందన..
## గజ్జహాల్లిలో వీధి దీపాల ఏర్పాటు





హోళగుంద పల్లె వెలుగు జూన్ 09 హొళగుంద మండలం గజ్జహాల్లి గ్రామంలో వీధి దీపాలు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పల్లె వెలుగు దినపత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు వెంటనే స్పందించారు. గ్రామంలో చీకటి సమస్యను గుర్తించి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్లా నబీరాసుల్ పాల్గొని గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలలో పనిచేయని లైట్లను మరమ్మతు చేయించి, అవసరమైన చోట కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. దీంతో రాత్రి వేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. సమస్యను త్వరితగతిన పరిష్కరించిన పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్లా నబీరాసుల్‌లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ఇదే విధంగా స్పందించాలని కోరారు.

## తేనెటీగల దాడిలో పలువురికి గాయాలు





మహానంది, పల్లె వెలుగు మహానంది ఏం సి ఫారంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాలలో తేనెటీగల దాడిలో పలువురికి గాయాలయ్యాయి. మంగళవారం సాయంత్రం కళాశాలలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, అవుట్సోర్సింగ్ వర్కర్ రాజ్ కుమార్, అటెండర్ జయమ్మా,ప్రథమ సంవత్సరం విద్యార్థి అరుణ్, పలువురు విద్యార్థులుపై తేనెటీగలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం పలు ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. వైద్యులు వారికి వైద్య సేవలు అందిస్తున్నారు.

# పెట్రోలు డీజిల్ గ్యాస్ నిత్య అవసర సరుగుల

### పై ఎమ్మార్వో కు వినతిపత్రం



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 9 కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంతరం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై అదనపు భారం మోపుతోందని ఎమ్మిగనూరుకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాసింవలి డిమాండ్ చేశారు ఆధ్వర్యంలో జూన్ 9 వ తేది ఇంధన ధరల పెరుగుదలకు నిరసనగా ఎమ్మిగనూర్ ఎమ్మార్వోకార్యాలయం వద్ద జరిగిన ధర్నా కు సంబందించిన కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం మరింత కష్టతరంగా మారిందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి, పెరిగిన ఇంధన ధరలను తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. 2014 తర్వాత అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వ కాలంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు గణనీయంగా పడిపోయాయి. అయినా దేశంలో పెట్రోల్, డీజిల్, సీ.ఎన్.జి, వంటగ్యాస్ ధరలు తగ్గించకుండా బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ ఆయిల్ కంపెనీలకు వేల కోట్లు దోచి పెట్టింది.అలాగే పెట్రోలియం ఉ త్పత్తులపై వివిధ రకాల పన్నులు వేసి ప్రభుత్వమే ప్రజలను సొమ్మును భారీగా దోచుకుందని తెలిపారు. కుడుమృతం హయంలో రెండు నెలల రోజుల్లో కేంద్ర ప్రభుత్వం డిజిల్ గ్యాస్ ధరలు పెంచడంతో అన్ని రకాల తినుబండారాలు మరియు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు హోటల్లో భోజనం కూడా రేట్లు పెంచారని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు ఇలాంటి అప్పుడు ఈ ప్రభుత్వం తమ న్యాయం చేసిన నమకం లేదని వారు ఆవేదన చెందారు వచ్చే ఎన్నికల్లో ఓటు వేస్తే మోసపోతామని వారు తెలిపారు ధరలు తగ్గించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కోఆర్డినేటర్ కాసింవలి తెలిపారుకార్యక్రమంలో నాయకులు సభ్యులు దేశాయ్ సీనియర్ నాయకులు రాజశేఖర్ ఆచారి ఎన్ ఎస్ యు ఐ విరేష్ యాదవ్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ గోనెగండ్ల సంబంధించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## పెంచిన గ్యాస్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్



కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ :- నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలశీలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్న ఎఐటియుసి యూనియన్ జండా దగ్గర నిరసన కార్యక్రమం తెలియజేశారు. వివరాల్లోకి వెళితే ఏఐటియుసి యూనియన్ మండల సెక్రెటరీ మహేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరంతరం వాడే గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందని నిరంతరం వాడే గ్యాస్ ధరను పెంచడంపై విమర్శించారు. గ్యాస్ ధరను పెంచడం వలన పేద మధ్యతరగతి స్థాయి వారిపై ఆర్థిక భారం పడుతుందని ఆయన తెలిపారు, అంతేకాకుండా గ్యాస్ ధరలు పెంచడం వలన స్కూళ్లలో వంట చేసే మిడ్ డే మీల్స్ వారికి ఆర్థిక భారం పెరిగి అంతేకాకుండా పెట్రోల్ డీజిల్ ధరలు కూడా పెంచడం వలన నిత్యవసర సరుకులు అయినటువంటి కూరగాయలు వంట సామాగ్రికి సంబంధించిన కూరగాయల ధరలు పెరిగే మిడ్ డే మీల్స్ వారికి ఆర్థిక భారం పడుతుందని, ఇప్పుడు విద్యార్థులకు ఇచ్చే 8 రూపాయలను పెంచి ఒకొక్క విద్యార్థికి చొప్పున 20 రూపాయలు అదనంగా చెల్లిస్తే పెరిగిన ధరల వల్ల స్కూళ్లలో వంటలు చేసే మిడ్ డే మీల్స్ వారికి ఆర్థిక భారం తగ్గి కొంతమేరకు ఉపశమనం కలుగుతుందని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ యూనియన్ మండల ట్రెజరీ శ్రీరంగా, ఆటో యూనియన్ సభ్యులు సుబ్రహ్మణ్యం ఆచారి, ఆంజనేయులు, కిషోర్, సురేష్, రాజు, పరశురాముడు మొదలగు కార్మికులు పాల్గొనడం జరిగినది.

# మోడీ గద్దె దిగిపో... పాలించే అర్హత కోల్పోయావ్.

### స్తంభించిన ట్రాఫిక్... కిలోమీటర్ల పొడువునా ఆగిపోయిన వాహనాలు.

- పెంచిన పెట్రోల్,డిజిల్, గ్యాస్, ఎరువుల ధరలను తగ్గించాలి.
- నంద్యాలలో వామపక్షాల ఆందోళన, రాస్తారోకో.



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

దేశ ప్రజలపై భారలు వేస్తున్న మోడీకి పాలించే అర్హత లేదని తక్షణమే అధికారం నుండి వైదోలగాలని సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎం ఎల్ ) ఎన్ డి నాయకులు డిమాండ్ చేశారు.
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజానీకం పై వేస్తున్న భారాలపైన,పెట్రోల్,డిజిల్, గ్యాస్, ఎరువుల ధరల పెంపును వ్యతిరేకిస్తూ సిపిఎం సిపిఐ, సిపిఐ (ఎం ఎల్ ) ఎన్.డి ఇతర వామపక్ష పార్టీల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నంద్యాల జిల్లాలో నిరసనలు రాస్తారోకో చేపట్టారు. అందులో భాగంగా నంద్యాల పట్టణంలో సిపిఎం సిపిఐ, సిపిఐ (ఎం ఎల్ ) ఎన్.డి ల ఆధ్వర్యంలో సంజీవ నగర్ నయరా పెట్రోల్ బంకు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఆటో లాగుతూ వినూత్నంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగ గంటపాటు రాస్తారోకో చేపట్టారు. దీంతో ట్రాఫిక్ స్థంభించిపోయింది. ఎక్కడికక్కడ బస్సులు,వాహనాలు కిలోమీటర్ల మేర ఆగిపోయాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే ప్రజల నెత్తిన పెట్రోల్,డీజిల్, వంటగ్యాసు ధరలను భారీగా పెంచి వేయడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాబోయే కాలంలో ఈ ధరల పెరుగుదల వలన అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు,సరుకుల ధరలు మరింత భారీగా పెరిగే అవకాశం ఉన్నాయని వెంటనే పెరిగిన ధరలను ఉపసంహరించుకోవాలని కోరుతూ జరిగిన రాస్తారోకో కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి రామచంద్రుడు సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ సిపిఎం నంద్యాల మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్ జిల్లా నాయకులు రత్నమయ్య సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్ సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు ప్రజాసంఘాల నాయకులు ధనుంజయుడు సుబ్బారావు శ్రీనివాసులు బుజ్జి రవి ఆంజనేయులు వీరితోపాటు మరో 100 మంది వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.
అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన రాస్తారోకో కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్లు అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. ప్రభాకర్ రెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాపకృద్దీన్, సిపిఐ (ఎం ఎల్ ) నాయకులు చౌడప్ప లు మాట్లాడుతూ ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకుని మన దేశంలో చమురు నిల్వలు తగ్గిపోయాయని అందువల్లనే పెంచాల్సి వస్తుందని, సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని రకాలుగా ప్రజలు సంయమనం పాటించాలని, పొదుపు పాటించాలని చెప్పడం చాలా సిగ్గుచేటని అన్నారు. ఎందుకంటే రష్యా ఎలాంటి ధర పెంచకుండా భారతదేశానికి సప్లై చేస్తామని చెప్తుంటే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షలు లకు తలోగ్గి రష్యా, ఇరాన్ ల నుండి ఆయిల్ ను కొనక పోవడం వలన దేశంలో ఆయిల్ కొరత ఏర్పడి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు . ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే ప్రజల పైన దాదాపు పది రూపాయలకు పైగా పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచడం జరిగిందని, అదేవిధంగా వంటగ్యాస్ ధరలను 100% ఉన్న ధరలను 200% పైగా పెంచి ప్రజల పైన పెద్ద ఎత్తున భారాలు వేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణను చేపట్టడం లేదని అన్నారు . అదుపు చేయాలనే ఆలోచన చేయకపోవడం దుర్మార్గమని ముఖ్యంగా అమెరికాలో అదానీ కేసులను మాఫీ చేసేంతవరకు ఏమాత్రం ధరలను పెంచకుండా మాఫీ చేసిన మరుసటి రోజు నుండే ప్రజల పైన ధరల పిడుగు ను వేయడం జరిగిందని తెలిపారు . కేంద్ర ప్రభుత్వం కేవలం అంబానీ అదాని ల కోసమే పాలన సాగిస్తూ ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు అంబానీ, ఆదానీలు బాగుండాలని సంకల్పంతో బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు . ఇప్పటికైనా ప్రజలకు అవసరమైన సంక్షేమ చర్యలను చేపట్టాలని లేకుంటే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్తారని అన్నారు. అదేవిధంగా రైతుల పైన పిడుగు లాంటి వార్తను వేసిందని ముఖ్యంగా ఎరువుల ధరలు రెట్టింపు చేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఇప్పటికే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక వేసిన పంటలను నష్టం నష్టాలలో అమ్ముకుని పెద్ద ఎత్తున రైతులు ఆత్మహత్యలు పాల్పడుతున్నారని రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వము రైతుల జీవితాలతో చెలగాటమాడుతుందని, రాబోయే కాలంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.




# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి.

## అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి.

**● అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి. ● బీఎల్ఓలకు స్వయంగా శిక్షణ ఇచ్చిన జిల్లా కలెక్టర్. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (Special Intensive Revision - 2026) కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలు) ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమ శిక్షణలో కలెక్టర్ స్వయంగా పాల్గొని బీఎల్ఓలకు సమగ్ర మార్గదర్శకాలు అందించారు. ఓటర్ల నమోదు ప్రక్రియ, ఎన్యూమరేషన్ ఫారాల భర్తీ, క్షేత్రస్థాయి ధృవీకరణ విధానాలు, ఓటరు జాబితా సవరణకు సంబంధించిన నిబంధనలపై వివరంగా అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని బీఎల్ఓలకు సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఖచ్చితమైన సమాచారంతో ఓటరు జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం ఓటరు జాబితాల రూపకల్పన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం ఎన్నికల నిర్వహణ జరుగుతుందని వివరించారు.

**తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు**

ఓటర్లు తప్పుడు వివరాలతో డిక్లరేషన్ ఇస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్-31 ప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. అలాగే ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం లేదా అధికారిక విధుల ఉల్లంఘనకు పాల్పడిన అధికారులపై సెక్షన్--32 కింద కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు.

**ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీ**

జూన్ 15 నుంచి ఇంటింటికీ వెళ్లే కార్యక్రమం ప్రారంభమైనప్పటికీ, అప్పటి వరకు వేచి ఉండకుండా వెంటనే ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేపట్టాలని బీఎల్ఓలకు సూచించారు. ప్రతి అర్హ ఓటరుకు ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**రాజకీయ పక్షపాతం లేకుండా విధులు నిర్వహించాలి**

ఎన్నికల ప్రక్రియలో పనిచేసే అధికారులు పూర్తిగా తటస్థంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనే భావన కలగకుండా ప్రశాంతంగా, సానుకూల దృక్పథంతో పని చేయాలని సూచించారు.

**ఓటరు నమోదు అర్హతలపై అవగాహన**

ఓటరుగా నమోదు కావడానికి భారతీయ పౌరసత్వం, 01-07-2026 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కావడం, సంబంధిత ప్రాంతంలో సాధారణ నివాసిగా ఉండటం వంటి అర్హతలు అవసరమని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**జూలై 14 వరకు ఇంటింటి సర్వే**

జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి, ఓటర్ల వివరాలను సేకరించి డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఒకే ఫారాన్ని పునరావృతంగా డిజిటలైజ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డిజిటలైజ్ చేసిన ఫారాలపై స్పష్టమైన గుర్తింపు ఉండాలని తెలిపారు.

**ఫారమ్ తిరిగి రాకపోతే కారణాలు స్పష్టంగా నమోదు చేయాలి**

ఎన్యుమరేషన్ ఫారమ్‌లు తిరిగి రాని సందర్భాల్లో కేవలం నాలుగు కారణాలైన ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ అనే వివరాలను మాత్రమే నమోదు చేయాలని సూచించారు. ఈ వివరాల ఆధారంగా బూత్ వారీగా ప్రత్యేక జాబితాలు తయారు చేసి ప్రజల అభ్యంతరాల కోసం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**జూలై 21న డ్రాఫ్ట్ ఓటరు జాబితా**

డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌ను జూలై 21న ప్రచురిస్తామని తెలిపారు. అనంతరం క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని, ఫారం--6 ద్వారా కొత్త ఓటరు నమోదు, ఫారం--7 ద్వారా తొలగింపు, ఫారం--8 ద్వారా మార్పులు లేదా నియోజకవర్గ మార్పులు చేపట్టవచ్చని వివరించారు.

**సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా**

అన్ని క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం పూర్తి పారదర్శకతతో సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రచురించబడుతుందని కలెక్టర్ తెలిపారు.

**అవసరం లేని పత్రాలు సేకరించవద్దు**

ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఆధార్, రేషన్ కార్డు, పాత ఎపిక్ కార్డు వంటి పత్రాల జిరాక్స్ కాపీలు సేకరించవద్దని సూచించారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు లేదా నివాస ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకటి స్వీకరించాలని చెప్పారు.

**పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి**

జూలై 14లోపు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలను ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉంటుందని ఈ మేరకు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని స్వయంగా పర్యవేక్షించాలని తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూడాలని, అవసరమైతే కేంద్రాల విభజన చేపట్టాలని తెలిపారు. అయితే ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈఆర్ఓలను కలెక్టర్ ఆదేశించారు.

**హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలి**

ఏఈఆర్ఓలు అందరూ హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నంబర్ 1950ను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సిస్టమ్ గుర్తించిన లోపాలు, వ్యత్యాసాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిచేయాలని సూచించారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, ఆత్మకూరు ఆర్డీఓ, ఈఆర్ఓ వెంకట శివ, నందికొట్కూరు, మిడుతూరు, పాములపాడు, కొత్తపల్లి, జూపాడుబంగ్లా, పగిడ్యాల మండలాల బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి




బేతంచెర్ల పల్లెవెలుగు ప్రతినిధి (జూన్ 9):- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి అని బేతంచెర్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖర్, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి లంక సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గించాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా బేతంచెర్ల పాత బస్టాండ్ భారత్ బేకరీ సర్కిల్ నందు సిపిఎం పార్టీ మండల నాయకులు ఎస్ కాజా బాషా అధ్యక్షతన రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ముందు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచమని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగినా అనంతరం మే నెలలో దశలవారీగా నాలుగుసార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం గ్యాస్ ధరలను పెంచడం ప్రజలపై అధిక భారాలను విధించడం ప్రజలను ద్రోహం చేయడమే అని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం గానీ అదే విధంగా అమలు చేయడం చాలా దుర్మార్గం అని వారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బి.రామాంజనేయులు ఎస్ కాజా బాషా ఏ.మద్దిలేటి స్వామి ఎస్.కె. భాష ఎల్ రామాంజనేయులు జె శ్రీనివాసులు కె. రామకృష్ణ వెంకట రాముడు, హుస్సేన్ భాష ఎస్టీ.గఫార్ జలంధర్ వెంకటేశ్వర్లు నరసప్ప ,గంగ శీను, బాలరాజు, టింగు, గద్ద గఫూర్, నాగరాజు, బక్కన్న , శ్రీను జి . విష్ణు షేక్షావలి, రాజు, వెంకటేశ్వర్లు, ఆటో బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ఆటోనగర్ బాధిత కార్మికులకు అండగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి






ఆటోనగర్‌లో జరిగిన అక్రమాలపై గత కొంతకాలంగా బాధిత కార్మికుల తరఫున పోరాటం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మరోసారి వారి సమస్యల పరిష్కారం కోసం ముందుకు వచ్చారు. ఆటోనగర్‌లో జరిగిన అక్రమాలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి చర్యలు లేకపోవడంతో బాధిత కార్మికులు మరోసారి భూమా బ్రహ్మానందరెడ్డిని కలిసి తమ గోడును వినిపించారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన కార్మికులతో కలిసి నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బాధితుల ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్టేషన్ సీఐ వ్యవహరించిన తీరు అభ్యంతరకరంగా ఉందని భూమా బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు. ప్రజాప్రతినిధిగా, బాధితుల తరఫున న్యాయం కోరుతూ వెళ్లిన తనతో సీఐ అమర్యాదకరంగా ప్రవర్తించారని ఆయన పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదును స్వీకరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ భూమా బ్రహ్మానందరెడ్డి బాధిత కార్మికులతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.
బాధితుల ఫిర్యాదును నమోదు చేసి, న్యాయమైన విచారణ చేపట్టే వరకు తాను వెనక్కి తగ్గబోనని ఆయన స్పష్టం చేశారు. పైస్థాయి అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సీఐ ప్రవర్తనపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆటోనగర్ బాధితుల ఫిర్యాదుపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
భూమా బ్రహ్మానందరెడ్డి చేపట్టిన ధర్నాకు స్పందించిన అధికారులు ఘటనపై దృష్టి సారించి బాధితుల ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేశారు. అనంతరం బాధితులకు న్యాయం జరిగేలా సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికితీసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో భూమా బ్రహ్మానందరెడ్డి తన ధర్నాను విరమించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాధిత కార్మికులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తానని భూమా బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఆటోనగర్ బాధిత కార్మికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మహానంది దేవస్థానానికి లాకర్ విరాళం.




మహానంది, పల్లె వెలుగు మహానంది దేవస్థానానికి హైదరాబాదులోని యశోద హాస్పిటల్ డాక్టర్ రాజశేఖర్ చక్రవర్తి, డాక్టర్ కిరణ్మయి దంపతులు మంగళవారం విరాళంగా అందజేసినట్లు సూపరిండెంట్ లు శశిధర్ రెడ్డి, నీలకంఠ రాజు తెలిపారు. రెండు లక్షల పైనే విలువ చేస్తుందని పేర్కొన్నారు. విలువైన వస్తువులు ఆభరణాలు లాకర్లలో భద్రపరుచుకోవడానికి దీనివల్ల అవకాశం ఏర్పడిందన్నారు. క్షేత్రంలో ఇంతవరకు విలువైన బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు దాచుకోవడానికి లాకర్ వసతి లేదని తెలిపారు. ప్రస్తుతం డాక్టర్ రాజశేఖర్ చక్రవర్తి , డాక్టర్ కిరణ్మయి దంపతుల ఆర్థిక సహాయ సహకారాలతో ఈ అవకాశం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, జగదీశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర టెన్నిస్ బాల్ క్రికెట్ కు ఎంపికైన రుద్రవరం యువకుడు చందు.



రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం లోని ఎస్సీ కాలనీకి చెందిన జజ్జూరి విజయ్ కుమార్ కుమారుడు చందు ఆంధ్ర టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రీమియం లీగ్ కు ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. వారి వివరాల మేరకు వైజాగ్ లో జరిగిన ఆంధ్రా టెన్నిస్ బాల్ క్రికెట్,ప్రీమియర్ లీగ్ వేలంలో 10 వేల రూపాయలు తో కాకినాడ రాయల్ ఛాలెంజ్ టీమ్ కి సెలెక్ట్ కావటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జజ్జూరి చందును గ్రామ పెద్దలు అభినందించారు. మరిన్ని క్రీడల్లో పాల్గొని జాతీయస్థాయికి ఎంపికై గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

# సర్వేయర్ సాయికుమార్ పై దాడి.



రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని కోటకొండ సచివాలయంలో సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న సాయి కుమార్ పై దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం పోలీసులు మాట్లాడుతూ కే కొత్తూరు గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి, అతని కుమారులు శివనాగిరెడ్డి, మాధవరెడ్డి కలిసి పొలం సబ్ డివిజన్ చేసే విషయంలో సర్వేయర్ సాయికుమార్ నిర్లక్ష్యం చేస్తున్నాడని అతనిపై దాడి చేశారన్నారు. బాధితుడు సర్వేయర్ సాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారి ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## మహిళలకు మాతృత్వం అపురూప వరం....

# డాక్టర్ నాగశ్రీజరెడ్డి.



రుద్రవరం. పల్లె వెలుగు : మహిళా మణులకు మాతృత్వం అనేది దేవుడిచ్చిన ఒక అపురూపమైన వరమని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగ శ్రీజ రెడ్డి అన్నారు .గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్' (పి ఎం ఎస్ ఎం ఏ) కార్యక్రమం ప్రారంభించి దశాబ్ద కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారి మాట్లాడుతూ గర్భధారణ సమయంలో మహిళలు తగు జాగ్రత్తలు తీసుకుంటే పండంటి సంతానం కలుగుతారని అన్నారు. గర్భవతులు చక్కటి పోషకాహారం భుజిస్తూ తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ వైద్య నిపుణులు చెప్పే ఆరోగ్యసూచనలు, సలహాలు పాటిస్తూ తగు విశ్రాంతి తీసుకుని ఎలాంటి ఆలోచనలు ఆందోళనలు లేకుండా ప్రశాంతంగా గడిపితే సుఖ ప్రసవం అవుతుందని తద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని మరియు కాన్పు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయించుకుంటే తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని అన్నారు .ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రత్నాలు హెల్త్ సూపర్వైజర్ మల్లేశ్వరి స్టాఫ్ నర్స్ రోజా మరియు ఆశాలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహానందిలో ద్విచక్ర వాహనాల చోరీ

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. మంగళవారం మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు. దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, ఏజెన్సీ ఉద్యోగి ప్రసాద్ ఇద్దరి వాహనాలైన పల్సర్, హెచ్ఎఫ్ డీలక్స్ చోరీకి గురైనట్లు తెలిపారు. క్షేత్ర పరిధిలో పార్కింగ్ చేసి విధులు నిమిత్తం వెళ్లి తిరిగి వచ్చి చూసుకోగా ద్విచక్ర వాహనాలు కనపడక పోవడంతో ఫిర్యాదు చేశారన్నారు.సీసీ కెమెరాలు పరిశీలించి వాటి ఆధారంగా విచారణ చేపడుతున్నామని ఎస్ఐ తెలిపారు.

## పారిశుద్ధ కార్మికులను సన్మానించి గౌరీ పేట కాలనీ వాసులు

**కాలనీలో వ్యర్థాల వర్గీకరణపై అవగాహన సదస్సు**



జూన్ 9 (పల్లెవెలుగు ప్రతినిధి):- నాలుగు వారాల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా మూడో వారంలో గౌరిపేట కాలనీలో "వ్యర్థాల వర్గీకరణ, మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాల పరిశుభ్రత"పై అవగాహన సదస్సు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ డి. హరి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఇంట్లో చెత్తను తడి, పొడిగా వేరు చేయాలని, తడి చెత్తను ఇంటి వద్దే శాస్త్రీయంగా ప్రాసెస్ చేసుకోవాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని, పొడి చెత్తను మాత్రమే మున్సిపల్ వాహనాలు సేకరిస్తాయని తెలిపారు. హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు, నిర్వాహకులు ప్లాస్టిక్ రహిత పొడి చెత్తను అందించాలని కోరారు. గౌరిపేట కాలనీలో పారిశుధ్య కార్మికు సునీత, నాగమద్దమ్మ ఆదిలక్ష్మి వారి,సేవలను గుర్తించిన కాలనీవాసులు వారిని సన్మానించి, కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో శానిటరీ మేస్త్రీలు, పారిశుధ్య కార్మికులు, మెప్మా ఆర్పీలు, స్థానికులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి






మహానంది, పల్లె వెలుగు రైతులు భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలని వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి, డాక్టర్ శృతి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలంలోని నందిపల్లె, సీతారామపురం గ్రామాల్లో మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. జయలక్ష్మి ఆధ్వర్యంలో 'ఖేత్ బచావో అభియాన్'పై రైతులతో గ్రామసభలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ..ఎరువులు, పురుగుమందులను విచక్షణారహితంగా వాడొద్దన్నారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులందరూ పంట సాగు హక్కు పత్రం కోసం రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి పత్రాలను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వి. వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్,రైతు సేవా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పాణ్యం పోలీసుల అద్భుత చొరవ....

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ హెచ్-40 బ్రిడ్జి కింద సర్వీస్ రోడ్డు నిర్మాణం.

**బ్లాక్ స్పాట్ తప్పించి సురక్షితమైన ప్రయాణంనకు మార్గం సుగమం.**

- **నిరంతరం పనిచేయు సీసీటీవీ కెమెరాలు, సోలార్ లైట్ల ఏర్పాటు.**
- **పరిసర ప్రాంతాల ప్రజలు, రైతుల హర్షం.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.









కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, ఐపీఎస్ సూచనల మేరకు, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, ఐపీఎస్ మరియు నంద్యాల జిల్లా సబ్ డివిజనల్ అధికారిణి కుమారి ఎం . జావళి ఆల్ఫోన్స్, ఐపీఎస్ ల ప్రత్యక్ష పర్యవేక్షణలో పాణ్యం పోలీసులు ప్రజా రక్షణ కోసం ఒక ప్రశంసనీయమైన ముందడుగు వేశారు.

పాణ్యం మండలం సుగాలి మెట్ట గ్రామం నుండి పిన్నపురం గ్రామానికి వెళ్ళడానికి ప్రజలు జాతీయ రహదారి (ఎన్ హెచ్-40) కి ఎదురుగా (ఆపోజిట్ లో) వెళ్ళవలసి వచ్చేది. ఈ క్రమంలో అక్కడ గత కొంతకాలంగా విపరీతంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూ, ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. ఈ ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్ యొక్క పరిస్థితిని గమనించిన పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, పాణ్యం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తక్షణమే స్పందించారు.

***ప్రమాదాలను పూర్తిగా నివారించడమే లక్ష్యంగా, సుగాలిమెట్ట నుండి ఎన్ హెచ్-40 రోడ్డు బ్రిడ్జి కింద గుండా వెళ్లేలా, నేషనల్ హైవే, రెవెన్యూ, ఎలక్ట్రికల్,అధికారులు మరియు పబ్లిక్ సహాయ సహకారంతో ఒక సురక్షితమైన సర్వీస్ రోడ్డును వేయించడం జరిగింది.***

ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత , నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్, నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి కుమారి ఎం. జావళి ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు సంబంధిత అధికారులు హాజరై నూతనంగా నిర్మించిన రోడ్డును అండర్ పాస్ బ్రిడ్జిను ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి మరియు డిజిపి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి ఉంచిందని,రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సువాలిమెట్ట మరియు పిన్నాపురం గ్రామ ప్రజల సౌకర్యార్థం ఒక నూతన అండర్ పాస్ ను, ప్రత్యేక రోడ్డును అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

రోడ్డు ప్రమాదం అనేది జరిగితే అందులో రెండు వైపులా ఉన్నవారూ బాధితులే అవుతారని, ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

బ్లాక్ స్పాట్ నివారణ కొరకు ఇంతకుముందు ప్రజలు యూటర్న్ తీసుకోవడానికి సుమారు 5.5 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వచ్చేది.ఎక్కువ దూరం ప్రయాణించలేక వాహనదారులు షార్ట్‌కట్ కోసం రాంగ్ రూట్ (తప్పుడు వైపు) లో ప్రయాణించడం వల్లే ఇక్కడ ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుండేవి. ఇలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు

**ప్రజలకు విజ్ఞప్తి:**

ఈ ఐదు కిలోమీటర్ల పరిధిలో వాహనదారులు ఎవరూ కూడా ప్రాణాలకు ముప్పు తెచ్చే విధంగా 'రాంగ్ సైడ్ డ్రైవింగ్' (తప్పుడు వైపు ప్రయాణం) చేయవద్దని, కొత్తగా ఏర్పాటు చేసిన అండర్ పాస్‌ను ఉపయోగించుకుని సురక్షితంగా ప్రయాణించాలని పోలీస్ శాఖ ప్రజలను కోరుతోంది. ఒక్క ప్రమాదాన్ని నివారించగలిగినా అది ఒక కుటుంబానికి పెద్ద ప్రాణభిక్ష అవుతుందని ఈ సందర్భంగా అధికారులు గుర్తుచేశారు.

ఈ అండర్ పాస్ నిర్మాణానికి సహకరించిన రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రెండు గ్రామాల ప్రజలకు జిల్లా పోలీస్ అధికారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఈ రోడ్డు వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలు**

జాతీయ రహదారిపై ఎదురెదురుగా వెళ్లి ప్రమాదంలకు గురికావడము నిరోదించడము వల్ల రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించబడతాయి.

ప్రజలకు ఈ నూతన సర్వీస్ రోడ్డు ద్వారా ప్రయాణ దూరం దాదాపు 5.5 కిలోమీటర్ల మేర తగ్గడంతో పాటు సమయం,ఇంధనం కూడా ఆదా అవుతాయి. పొలాలకు వెళ్లే రైతులతో పాటు, మూగజీవాలు (పశువులు) కూడా ఎటువంటి ప్రమాదం లేకుండా సురక్షితంగా రోడ్డు దాటడానికి ఈ మార్గం ఎంతో అనుకూలంగా మారింది.

ఈ మార్గంనకు ఇరువైపులా సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం వలన రాత్రి ప్రమాదాలను నివారించడమే కాకుండా నిరంతరం పనిచేయు సీసీటీవీ కెమెరాలను అమర్చడం వలన నేరాలు జరగకుండా నివారించవచ్చు.

**సులభతరమైన ప్రయాణం**

సుగాలిమెట్ట మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఎటువంటి ప్రమాదములు జరగకుండా సునాయాసంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. ప్రజల ప్రాణ రక్షణే ధ్యేయంగా, ప్రమాదాల నివారణకు యుద్ధప్రాతిపదికన ఈ సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేసిన పాణ్యం సీఐ శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి మరియు సిబ్బందిని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ మరియు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. పోలీసుల తీసుకున్న ఈ నిర్ణయం పట్ల స్థానిక ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# జిల్లాలో 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన లక్ష్యం.

- **56 పాఠశాలల్లో 'అనంత అరణ్య' ప్లాంటేషన్ కార్యక్రమం.**
- **జలధార - జలహారతి పనులు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి.**
- **హార్టికల్చర్ విస్తరణతోనే రైతుల ఆదాయం, జిల్లా జీడీపీ పెరుగుతుంది : కలెక్టర్ రాజకుమారి.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా ఆర్థికాభివృద్ధి, రైతుల ఆదాయాల పెంపు లక్ష్యంగా హార్టికల్చర్ విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా జిల్లా జీడీపీని గణనీయంగా పెంచేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కార్యాచరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపీడీఓలు, ఉపాధి హామీ, జలవనరులు తదితర శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో హార్టికల్చర్ విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన, అనంత అరణ్య (అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్), జలధార-- జలహారతి కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో అమలవుతున్న అనంత అరణ్య ( యు హెచ్ డి ప్లాంటేషన్) కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. హార్ట్‌ఫుల్‌నెస్ ఫౌండేషన్ సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిక చేసిన 56 విద్యాసంస్థల్లో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, కంపోస్ట్ పిట్స్, సోక్ పిట్స్, సోలార్ ఎనర్జీ వినియోగం వంటి కార్యక్రమాలు చేపట్టి వాటిని నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

జిల్లా ఆర్థికాభివృద్ధిలో హార్టికల్చర్ కీలక పాత్ర పోషిస్తోందని... ప్రస్తుతం 49 వేల హెక్టార్లలో సాగవుతున్న ఉద్యానవన పంటలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం 49 వేల హెక్టార్లలో సాగవుతున్న హార్టికల్చర్ ద్వారా సుమారు రూ.7,500 కోట్ల ఆదాయం లభిస్తుండగా, 2.70 లక్షల హెక్టార్లలో సాగవుతున్న సంప్రదాయ వ్యవసాయం ద్వారా రూ.3,500 కోట్ల ఆదాయం మాత్రమే వస్తోందని వివరించారు. రైతుల ఆదాయాలు, జిల్లా జీడీపీ, తలసరి ఆదాయాన్ని పెంచేందుకు హార్టికల్చర్ విస్తరణపై అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. డోన్, మహానంది వంటి ప్రాంతాల్లో ఉద్యానవన పంటల ద్వారా అధిక ఆదాయాలు వస్తుండగా, వరి సాగుపై అధికంగా ఆధారపడుతున్న కొన్ని మండలాల్లో తలసరి ఆదాయం తక్కువగా ఉందని పేర్కొన్నారు. రైతులను అధిక ఆదాయం వచ్చే పంటల వైపు మళ్లించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ- =జు+రా) ద్వారా ఈ ఏడాది 5,000 ఎకరాల్లో హార్టికల్చర్ ప్లాంటేషన్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఏ ప్రాంతానికి ఏ పంట అనుకూలమో గుర్తించి రైతులకు అవగాహన కల్పించాలని, లబ్ధిదారుల ఎంపిక, సాగు వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని ఆదేశించారు.ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో యువత, మహిళా సంఘాలు, ఆసక్తి కలిగిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పాలు ఆధారిత ఉత్పత్తులు, గోంగూర పికిల్స్, మిల్లెట్ ఉత్పత్తులు, ఆర్గానిక్ సోప్స్, బేకరీ ఉత్పత్తులు తదితర యూనిట్ల స్థాపనకు బ్యాంకు రుణాలు, సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జూలై నెలలోపు కనీసం 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో పశుసంవర్ధక రంగం ద్వారా సుమారు రూ.5,000 కోట్ల ఆదాయం లభిస్తోందని, పాల ఉత్పత్తిని పెంచేందుకు పశువులకు నాణ్యమైన మేత, దాణా అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం రోజుకు 11 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుండగా, జిల్లాకు 16 లక్షల లీటర్ల ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. జలధార - జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన 2,150 పనులలో 761 పనులు పూర్తయ్యాయని, ఇంకా పూర్తి కాని పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా తక్కువ ప్రగతి నమోదైన మండలాల్లో అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు.

# మట్టి కోసం రైతుల సిగపట్లు

## మైనర్ ఇరిగేషన్ అధికారితో రైతుల వాగ్వాదం





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 9 : మట్టి కోసం రైతులు సిగపట్లు పట్టుకునే దుర్భరపు దారిద్రపు పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. మట్టి తోలుకునే విషయంపై ఆ గ్రామంలో రెండు వర్గాల మధ్య ఆధిపత్యపు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సంఘటన పోలీసులు దృష్టికి రావడంతో పోలీసులు వెంటనే ఇ క్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటనకు సంబంధించి గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమలకాల్వ గ్రామంలోని ప్రేమ చెరువులో తెలుగుదేశం పార్టీకి చెందినవారు ప్రోక్ లైనర్లు ఏర్పాటు చేసుకొని గత మూడు రోజుల నుండి పొలాలకు మట్టిని తరలించే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ఈ మట్టిని తరలించే విషయంలో ట్రాక్టర్కు ఒక రేటు నిర్ణయించి ఆ ప్రకారంగా ప్రేమ చెరువు నుండి మట్టిని తరలిస్తున్నారు. పొలాలకైతే ఒక రేటు, గ్రామంలోకి అయితే ఇంకో రేటు ప్రకారం ధరను నిర్ణయించి అమ్ముతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మట్టితోలే విషయంలో టి డి పి వారి పె త్తనాన్ని సహించలేని మరో వై సి పి వర్గం, తాము కూడా మట్టిని తరలించాలని ప్రయత్నాలు చేశారు. అయితే ఇందుకు అధికారుల నుండి అనుమతి లభించలేదు. అధికారుల నుండి అనుమతి రాకపోవడంతో, స్వయంగా వారే చెరువులోకి దిగి మంగళవారం నాడు మట్టితోనే ప్రయత్నాలు చేశారు. దీనితోటి డి పి వర్గం వారు అధికారుల నుండి ఒత్తిడి తెచ్చి మట్టిని తోలే ప్రయత్నాలకు పుల్ స్టాప్ పెట్టించాలని నిర్ణయించారు. వెంటనే మైనర్ ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అర్జున్ సింగ్ మట్టిని తోలే ప్రయత్నాలను ఆపివేయాలని ఒత్తిడి చేసినట్లుగా మరో వై సి పి వారు చెప్తున్నారు. ఈ సంఘటన పోలీసుల దృష్టికి రావడంతో ఎస్ఐ జగన్మోహన్ పోలీస్ సిబ్బందితో కలిసి మంగళవారం మధ్యాహ్నం వద్దకు చేరుకున్నారు.వారు మట్టిని తోలుకునేందుకు అనుమతి తెచ్చుకున్నారని మీరు కూడా అనుమతి తెచ్చుకొని మట్టిని తోలుకొండని మైనర్ ఇరిగేషన్ ఎ ఇ అర్జున్ సింగ్ వై సి పి వారికి చెప్పారు. ఈ విషయంలో వై సి పి వారు వినకపోవడంతో, ఎస్ ఐ జగన్ మోహన్ ఇరు వర్గాల వారిని పిలిపించి మట్టితోలే ప్రయత్నాలను విరమింప చేశారు. ఈ విషయాన్ని జీర్ణించుకోలేని రైతులు, కొందరు వైసిపి నాయకులతో కలిసి మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. కలెక్టర్ సంబంధిత మైనర్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను కలవమని చెప్పిన మేరకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వెంకటేశ్వరరావు ను కలిసి పరిస్థితిని గురించి వివరించారు. మట్టి తోలుకునేందుకు తమకు కూడా అనుమతి ఇస్తే తాము మట్టి తోలుకుంటామని ఇ ఇ కి చెప్పుకున్నారు. ఈ విషయంలో అనుమతి ఇచ్చేందుకు ఈఈ వెంకటేశ్వరరావు నిరాకరించడంతో రైతులకు కొద్దిసేపు వాగ్వాదానికి దిగారు. ఈ విషయంలో తాను అనుమతి ఇచ్చేది లేదంటూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ వెంకటేశ్వరరావు ఖరాఖండిగా చెప్పి అక్కడినుండి వెళ్లిపోయారు. రైతులు వైఎస్ఆర్ పార్టీకి చెందిన నాయకులు రైతులతో కలిసి తిరిగి ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లేందుకు కార్యాలయం వద్ద తిష్ట వేసి కూర్చున్నారు. రైతుల మధ్య కలెక్టర్ కార్యాలయం వద్ద కూడా వాగ్వాదం చోటుచేసుకుంది. అయితే మట్టి తరలించే విషయంలో తమను కూడా ఎప్పై నిలువరించే ప్రయత్నాన్ని చేసిన విషయాన్ని టిడిపి వర్గాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. అయితే బుధవారం మాత్రం చెరువు నుండి మట్టిని తరలించే తీరాలని టిడిపి వర్గీలు గట్టి నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం.

## ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ జయరాజు పై దాడికి ప్రయత్నించిన దుండగులను

# వెంటనే అరెస్ట్ చేయాలి

**కర్నూలు, జూన్ 09. పల్లె వెలుగు:**



భూ కబ్జాలపై వార్తలు రాస్తే జీర్ణించుకోలేని కబ్జాదారులు మంత్రాలయం రిపోర్టర్ జయరాజుపై దాడికి ప్రయత్నించడం సిగ్గుచేటని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (×జీఖ) జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు ఎన్ వెంకట సుబ్బయ్య, కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణా రెడ్డి, భాష్యం మధు సుధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి, జిల్లా సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, వెంకటేష్, ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, చిరంజీవి డిమాండ్ చేశారు. మంత్రాలయం సమీపంలో తుంగభద్ర నదీ సమీపంలో బఫర్ జోన్ భూమిని ఆక్రమించి వెంచర్ వేసి అమ్ముకుంటున్న విషయం తెలుసుకొని వరుస కథనాలు ఆంధ్ర జ్యోతి పేపర్ లో రాయడం జరిగిందన్నారు. దీంతో అధికారులు స్పందించి వంక పోరం బోకు భూమిలో ఏర్పాటు చేసిన ప్రహరీ గోడను కూల్చేసేందుకు నోటీసులు ఇచ్చారన్నారు. అంతేకాక కూల్చివేతకు రావడంతో అధికారులు రావడంతో జయరాజ్ తో పాటు మరికొంత మంది జర్నలిస్టులు కబ్జా చేసిన ప్రాంతానికి వెళ్లారన్నారు. అయితే అక్కడే ఉన్న కబ్జాదారులు జయరాజ్ పై బూతు పురాణం అందుకోవడమే కాకుండా దాడికి ప్రయత్నించడం దుర్మార్గం అన్నారు. తప్పులు ఎత్తి చూపితే ఇలా దాడులకు పాల్పడే సంసృతి ఇటీవల పెరిగిపోయిందని చెప్పారు. జయరాజ్ పై దాడికి ప్రయత్నించిన కబ్జాదారులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జయరాజ్ కు భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తగిన భద్రత కల్పించాలని కోరారు. జర్నలిస్టుల పై దాడులు, బెదిరింపులు రోజు రోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి డిమాండ్ చేశారు. దాడుల నివారణకు యాంటి ఎటాక్ కమిటీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# దోర్నిపాడు టు టాలీవుడ్

## 'పెద్ది' సినిమాలో మెరిసిన మన పల్లెటూరికుర్రాడు అత్తార్ గఫూర్!

దొర్నిపాడు జూన్ 9 పల్లె వెలుగు న్యూస్ ఆదరించడానికి అమ్మ లేదు... అండగా నిలబడడానికి నాన్న లేదు. చుట్టూ ఉన్న ప్రపంచంలో తనేంటో నిరూపించుకోవడానికి కేవలం గుండె నిండా ధైర్యం, నటనపై ప్రాణం మాత్రమే ఉన్నాయి. అంతులేని కష్టాల సుడిగుండంలో పడినా ఏనాడూ అధైర్యపడలేదు. విధి ఆడిన వింత నాటకంలో వెనుకంజ వేయకుండా, నేడు టాలీవుడ్ వెండితెరపై 'పెద్ది' సినిమాలో ఒక కీలక పాత్రలో మెరిసి, అందరిచేత శభాష్ అనిపించుకుంటున్నాడు మన దొర్నిపాడు గ్రామానికి చెందిన బాలనటుడు అత్తార్ గఫూర్ పట్టుదల కష్టపడే మనస్తత్వం ఉంటే సాధించలేనిది లేదు అనేందుకు నంద్యాల జిల్లా దొర్నిపాడు గ్రామానికి చెందిన అత్తార్ మీరాసాహెబ్ మనవడుగఫూర్19సంవత్సరాల యువకుడు. వెండితెరపైక్రెజీగఫార్ గఅగ్రకథానాయకుడురామ్ చరణ్ నటించిన పెద్ది సినిమాలోఒక వెలుగుచూపలుసినిమాల్లో,సీరియల్ లలోనటిస్తూ అంచెలుఅంచెలుగ ఎదుగు తున్నాడు.ఇటీవల విడుదలైన రామ్ చరణ్ పెద్ది సినిమాలో నటించాడు గఫూర్. సినీ అవకాశాలు రావడం పట్ల కుటుంబ సభ్యులు. గ్రామస్తులు ఆనందం వ్యక్త పరుస్తున్నారు చిన్న తనం లోనే సినిమా రంగం పై ఆసక్తి తో హైదరాబాద్ వెళ్లడని. తాత అత్తర్ మీరాసాహెబ్ తెలిపారు. గఫూర్ అక్కడే నటన నేర్చు కుంటూ సినిమా లే కాక వెబ్ సిరీస్ కుటుంబ నీ రియ లలలో నటించాడు, జానీ జిగర్, డాన్ బోస్కో, అఖండ 2, పెద్ది సినిమాలో నటించాడు అన్నారు ,ఎన్టీఆర్ నటిస్తున్న డ్రాగన్ మూవీ లో నటించానని. గఫూర్ తెలిపాడు. ఇవే కాక పలు సీరియల్ కార్తీక దీపం,పాపేమా ఆరో ప్రాణం,జీవన జ్యోతి,ప్రవంతి. మా అత్త బంగారంలలో నటించానని అన్నారు



అత్తార్ గఫూర్

ప్రముఖ దర్శకుడు రాఘవేంద్ర రావ్ తీసిన లైఫ్ పార్టనర్ వెబ్ సిరీస్ నటించాడు.సినిమా,. సీరియల్స్ లలో అవకాశాలు రావడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్త పరుస్తున్నారు, దొర్నిపాడు గ్రామానికి చెందినఅత్తర్ గఫూర్ మరిన్ని సినీ అవకాశాలు రావలని, కోరుచున్నారు,ఈసందర్బంగ గఫూర్ మేన మామన్యాయవాది బాషామాట్లాడుతూ ,నటుడుగఫూర్ 2.సంవత్సరాల. వయస్సులో తల్లి తండ్రులకు దూరమయ్యాడు. అన్నారు.మానాన్న తనఇద్దరు కుమారు లతో పాటు. మనవడు గఫూర్ నుకూరగాయలు అమ్ముతూ పెంచాడుఅన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణకు బ్రిడ్జి కింద

# సర్వీస్ రోడ్డు నిర్మాణం..

పాణ్యం జూన్ 9 పల్లె వెలుగు : మండలంలోనీ సుగాలి మెట్ట వద్ద అండర్ పాస్ బ్రిడ్జిని



పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి,జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్,అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు,ఏఎస్పి మంద జావలి ఐపిఎస్, హైవే అథారిటీ అధికారులు వ ం ం గ ౕ ళ ౕ ఎ ా ం ౕ ం ప్రారంభించారు.సుగాలి మెట్ట వద్దా ఎన్ హెచ్- 40 నాలుగు వరుసల జాతీయ రహదారి పై తరచూ రాంగ్



రూట్లో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతున్న పిన్నాపురం గ్రామ ప్రజలు.తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించిన స్థానిక సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి గ్రామ ప్రజల విజ్ఞప్తితో.హైవే దాటే కూలీలు, వృద్ధులు,విద్యార్థులు బైక్, స్కూటర్లు నడిపేవారు, రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్లే వారు ప్రమాదాల బారిన పడకుండా పిన్నాపురం, సుగాలి మిట్ట గ్రామ ప్రజలు ఈ అండర్ పాస్ బ్రిడ్జిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన అధికారులు. ఈ మార్గమునకు ఇరువైపులా సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం వలన రాత్రి ప్రమాదాలను నివారించడమే కాకుండా నిరంతరం సీసీటీవీ కెమెరాలను అమర్చడం వలన నేరాలు జరగకుండా నివారించవచ్చని అధికారులు తెలిపారు. ఈ అండర్ ప్లస్ సర్వీస్ రోడ్డును ఏర్పాటుచేసిన సిఐ కిరణ్ కుమార్ రెడ్డిని, డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ప్రత్యేకంగా అభినందించారు. పోలీసుల నిర్ణయం పట్ల స్థానిక ప్రజలు,రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాణ్యం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి,గడివేముల ఎస్సై నాగార్జున్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,టీడీపీ మండల కన్వీనర్ జయరాం రెడ్డి, ఎంపిటిసిలు రంగా రమేష్,భాస్కర్ రెడ్డి ఇతర టీడీపీ నాయకులు,కార్యకర్తలు పిన్నాపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచండి.



తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 9పల్లె వెలుగు కూరగాయల మార్కెట్లను మరింత పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి అధికారులకు, నిర్వాహకులకు సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా మంగళవారం నగరంలోని జయనగర్, పరసాల వీధి, చింతకాయల వీధి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కాగా జయ నగర్ కాలనీలో కాలువలు పాడైపోయాయని ప్రజలు కమిషనర్ ను కోరగా వాటిని వెంటనే బాగు చేయాలని అధికారులకు చెప్పారు. నగరంలోని అన్ని ప్రధాన కాలువల్లో షిల్టు తీపించి శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. నగరంలో ఎక్కడా కూడా చెత్తకుప్పలు లేకుండా పారిశుధ్య సిబ్బంది తొలగించాలని సూచించారు. రామచంద్ర పుష్కరిణి చుట్టూ ఎక్కడ చెత్త వేయకుండా చూడాలని తెలిపారు. పరసాల వీధిలోని మార్కెట్లో సమస్యలను వ్యాపారులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. రాత్రి వేళల్లో అనుమానితులు గోడదూకి మార్కెట్లోకి వస్తున్నారని, ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని కోరారు. మార్కెట్ లోకి ప్రజలు ఎక్కువగా వస్తుంటారని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. తన దృష్టికి తీసుకు వచ్చిన స్థానికుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డిఈ లు మధు, లలిత, శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

## జూపాడుబంగ్లా ఎస్సీ బాలికల హాస్టల్లో 12వ తేదీ నుండి అడ్మిషన్లు ప్రారంభం వార్డెన్ ఉమాదేవి



జూపాడుబంగ్లా: జూన్ :9: పల్లె వెలుగు మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల హాస్టల్ లో ఈ నెల 12వ తేదీ నుండి అడ్మిషన్లు 6 తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థినిలకు అడ్మిషన్ లు నిర్వహించడం జరుగుతుందని వార్డెన్ ఉమాదేవి తెలిపారు. ఎస్సీ హాస్టల్లో చేరాలనుకునే విద్యార్థినీలు క్రింద తెలిపిన సర్టిఫికెట్లు తీసుకుని రావాలి.. ఆధార్ కార్డులు తల్లిదండ్రులవి విద్యార్థినివి ,రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ,విద్యార్థిని టి సి , ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు ,మూడు ఫోటోలు తీసుకొని రావాలని తెలిపారు . ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ ఉమాదేవి మాట్లాడుతూ హాస్టల్లో బాలికలకు అన్ని వసతులు బాలికల రక్షణ కోసం అన్ని ఏర్పాట్లు మంచి భోజనం మంచివసతి, విద్యార్థినీలు చదువుకునేందుకు హాలు వసతి సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ఎస్సీ హాస్టల్లో చదువుకున్న విద్యార్థినిలు మంచి ప్రతిభను కనపరిచారని, రెండుసార్లు రాష్ట్రస్థాయిలో అవార్డులు కూడా ఏసి హాస్టల్ తరఫున విద్యార్థునిలు తీసుకున్నారని అన్నారు. గ్రామాల్లో చదువుకునే విద్యార్థినీలుకు ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు స్వదినియోగం చేసుకోవాలని కోరారు.

## బాలికల భద్రత మనందరి బాధ్యత

**- ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగేశ్వరమ్మ**



కొత్తపల్లి - పల్లె వెలుగు : బాలికలను భద్రంగా, సురక్షితంగా చూసుకోవడం మనందరి బాధ్యత అని ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగేశ్వరమ్మ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో అంగన్వాడీ సెంటర్ నందు కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాంగా చిన్నారులకు ఎటువంటి పౌష్టికాహారం ఇవ్వాలని చెప్పారు. అదేవిధంగా బాల్యవివహాల నిర్మూలణపై, బాల్యవివాహాల వల్ల చిన్న వయస్సులో కలిగే ఆరోగ్య సమస్యలపై తల్లులకు అవగాహన కల్పించారు. మనందరం బాలికలను బాగా చదివించాలన్నారు. బాలికల చదువు భవితకు వెలుగు అన్నారు. అనంతరం బాల్యవివాహాలు, బాలికల భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.

## ఆక్వా రైతు సంఘం ప్రతినిధులకు ఘన సన్మానం



ముమ్మిడివరం,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా రైతు సంఘం ప్రతినిధులను పాలకొల్లు క్షత్రియ సేవా సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆక్వా రైతుల కోసం ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి, వారి సమస్యల పరిష్కారంలో విశేష కృషి చేస్తున్నందుకు గాను సంఘం ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు కనుమూరి భాస్కర రాజు, అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, ఉపాధ్యక్షులు ఈదర యశ్వంత్ కుమార్, కార్యదర్శి త్సవటపల్లి నాగభూషణం, సహాయ కార్యదర్శి ఎమ్ శ్రీహరి వర్మ, కోశాధికారి డి మధుసూధన రావు పాల్గొన్నారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులు దాట్ల పృథ్వీరాజు, అల్లూరి రమేష్ రాజు, యాళ్ళ వెంకట ఆనందం, కాకర్ల వినాయకం, సత్తినీడి వెంకటేశ్వరరావు, మేడిది జాన్ డేవిడ్ రాజు, చిలికాని సూర్యారావు, రుద్రరాజు రామలింగ రాజు, సిరికొండ సతీష్, భూపతిరాజు శ్రీనివాస రాజు, సజ్జా వీర వెంకట సత్యనారాయణ, పూసపాటి వెంకట రాజు, సాగిరాజు విజయ నాగరాజులను శాలువాలు మరియు పూలమాలలతో సత్కరించారు. ఆక్వా రంగానికి ఈ సంఘం అందిస్తున్న సేవలను ప్రతినిధులు ఈ సందర్భంగా కొనియాడారు

## యానాంలో వైకల్య ధృవీకరణ పత్రాల శిబిరం

యానాం,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- పుదుచ్చేరి ప్రభుత్వం, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఆధ్వర్యంలో యానాంలో వైకల్య ధృవీకరణ పత్రాల జారీ కోసం ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ నెల 10, 11 మరియు 12 తేదీలలో ఈ శిబిరం కొనసాగుతుంది. వైకల్య ధృవీకరణ పత్రం పొందగోరే వారు తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గతంలో తీసుకున్న ధృవీకరణ పత్రాలు మరియు వైకల్యాన్ని తెలియజేసే రెండు ఫోటోలను వెంట తీసుకురావాల్సి ఉంటుంది. గ్రామ ప్రాంత ప్రజలు తమ పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాలను (సబ్ సెంటర్లు), యానాం పట్టణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య ఉప కేంద్రాలలో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు మరియు ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు దరఖాస్తుల నమోదు ప్రక్రియ జరుగుతుందని వైద్య శాఖాధికారి తెలిపారు. అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు

## యానాంలో పారిశుధ్య పనుల పరిశీలన



యానాం,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- యానాం రీజనల్ అడ్మినిస్ట్రేటర్ (=ూ) నేరుగా రంగంలోకి దిగి పట్టణంలోని పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోడ్ల పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను, నిర్మాణ వ్యర్థాలను పరిశీలించిన ఆయన, చెత్త సేకరణ వాహనాల్లో భవన నిర్మాణ వ్యర్థాలను (ణవఎతీఅం) లోడ్ చేయవద్దని సిబ్బందిని గట్టిగా వారించారు. పారిశుధ్య నిర్వహణలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ తనిఖీల అనంతరం, యానాం మున్సిపల్ కమిషనర్ మరియు హెల్త్ అండ్ రిక్రియేషన్ (ఎ=) ఇంచార్జ్‌లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వారితో చర్చించారు. పారిశుధ్య మెరుగుదలకు సంబంధించి తగు సూచనలు చేశారు. పౌరుల ఆరోగ్యం మరియు పట్టణ సౌందర్యం దృష్ట్యా పారిశుధ్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వ్యర్థాల తొలగింపులో నిర్లక్ష్యం వహించవద్దని ఈ సందర్భంగా అధికారులను ఆయన ఆదేశించారు

## నిత్యావసర ధరల పెంపుపై నిరసిస్తూ కాజులూరులో రాస్తారోకో

కాజులూరు,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువులు మరియు ఎరువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ కాకినాడ జిల్లా కాజులూరు మండలం చేదువాడ వంతెన వద్ద సిపిఎం పార్టీ మండల కమిటీ మరియు కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వల్లు రాజబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరంతరం పెంచుతున్న ధరలతో సామాన్యుల బతుకులు భారంగా



మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. రవాణా వ్యయాలు పెరగడం వల్ల నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, డీజిల్ ధర పెంపుతో వ్యవసాయ ఖర్చులు పెరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రాజశేఖర్ మాట్లాడుతూ ఎరువుల ధరలు భారీగా పెంచడం వల్ల అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, ఈ ధరలపై కూటమి ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. పెరిగిన ధరలను తగ్గించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురుపూడి భూ చక్రం, పెంకె సూర్యనారాయణ, కురుపూడి కోటేశ్వరరావు, సందాల సూర్యనారాయణ, గంజా అప్పారావు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని వినతి



తాళ్ళరేవు,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం సుంకరపాలెం గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతూ స్థానిక ఎంపీటీసీ సభ్యుడు గుత్తుల శ్రీను సుంకరపాలెం గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. సుంకరపాలెం గ్రామంలోని ప్రధాన రహదారికి సమీపంలో గల పంట కాలువను పూడ్చివేసి, దాని పక్కనే ఉన్న పోరంబోకు భూమిని ఆక్రమించి ఒక వ్యక్తి దుకాణ నిర్మాణం చేపడుతున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వరాదని, ముఖ్యంగా విద్యుత్ మీటర్ మంజూరు చేయకూడదని ఎంపీటీసీ గుత్తుల శ్రీను కోరారు. ఇప్పటికే మూసివేసిన పంట కాలువను వెంటనే తవ్వించి పునరుద్ధరించాలని, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలను దెబ్బతీసే ఇటువంటి అక్రమ నిర్మాణాల పట్ల కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కూడా కోరుతున్నారు

## కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు, పోతుల మోహనరావు



గండేపల్లి,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తోందని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టీడీపీ అధ్యక్షులు పోతుల మోహనరావు పేర్కొన్నారు. గండేపల్లిలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర సహకారం అందుకుంటూ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా ప్రగతి సాధిస్తోందని తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణం, రోడ్లు మరియు నీటిపారుదల ప్రాజెక్టుల పనులు వేగవంతం అయ్యాయని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలతో ప్రజలకు సంక్షేమం అందుతోందని వివరించారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తూ, మెగా డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం పురోగమిస్తోందని ఆయన తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని పేర్కొంటూ, మామిడాడ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 5 కోట్లు, తాళ్లూరు లిఫ్ట్‌కు 52 కోట్లు, మల్లవరం ప్రాజెక్టుకు 132 కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ హామీల అమలులో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు

## అంగన్‌వాడీ కార్యకర్తలకు ఏఐ ఆధారిత శిక్షణ



తాళ్ళరేవు,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలోని చల్లంగిపేట డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవచేతన కార్యక్రమంలో భాగంగా, 0-6 సంవత్సరాల పిల్లల ఎదుగుదలను ఏఐ (కృత్రిమ మేధ) ఆధారిత పద్ధతిలో పరిశీలించే విధానంపై ఈ శిక్షణ సాగింది. తాళ్లరేవు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి వై శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కాకినాడ జిల్లా మాస్టర్ ట్రైనర్ వై లక్ష్మి పాల్గొని నవచేతన యాప్ వినియోగం మరియు పిల్లల అభివృద్ధిని అంచనా వేసే శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వై శ్రీదేవి మాట్లాడుతూ, పిల్లల జీవితంలో తొలి 1000 రోజులు అత్యంత కీలకమని, సరైన పోషణ మరియు అభ్యసన అవకాశాలతో వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని పేర్కొన్నారు. తాళ్లరేవు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ, పసితనంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై సూచనలు చేశారు. నవచేతన అనేది ప్రాథమిక పరిశీలన సాధనం మాత్రమేనని, తుది నిర్ధారణను వైద్య నిపుణులు చేస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పర్యవేక్షకులు పి కనక రత్నం, సిహెచ్ నాగలక్ష్మి, కె రమణి కుమారి మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## గోదావరి పుష్కరాలు 2027 పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు




రాజమండ్రి,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- గోదావరి పుష్కరాలు 2027 సందర్భంగా యాత్రికులకు మెరుగైన అనుభూతిని అందించేందుకు సమగ్ర పర్యాటక ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను మరియు టూర్ అసోసియేషన్ ప్రతినిధులను ఆదేశించారు. బొమ్మూరు కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాజమహేంద్రవరం కేంద్రంగా మారేడుమిల్లి, పాపికొండలు, దిండి, పంచారామ క్షేత్రాలను కలుపుతూ నూతన టూరిస్ట్ సర్క్యూట్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సంప్రదాయ వంటకాలు, స్థానిక సంస్కృతిని ప్రతిబింబించే ఎక్స్‌పీరియన్స్ టూరిజంను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. సమావేశంలో క్యాబ్ అసోసియేషన్ ప్రతినిధులు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల వద్ద సమాచార సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరగా, టూరిజం అంబాసిడర్‌ను నియమించాలని ప్రతినిధులు ప్రతిపాదించారు. వారం రోజుల్లో వినూత్న ప్రణాళికలతో ముందుకు రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఆర్డీ ఎన్ వి వి ఎస్ మూర్తి, జిల్లా టూరిజం అధికారి పి వెంకటాచలం, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం వై ఎస్ ఎం మూర్తి, జిల్లా దేవాదాయ అధికారి ఈ వి సుబ్బరావు, డీఆర్డీఏ పీడీ బి నగేష్, మెప్మా పీడీ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

## సేవా మూర్తి, దాతృత్వానికి మారుపేరు అన్నందేవుల రామ సూర్య సీత మహాలక్ష్మి కన్నుమూత



కడియం,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- కడియపులంక గ్రామానికి చెందిన ప్రముఖ దాత అన్నందేవుల రామ సూర్య సీత మహాలక్ష్మి (96) మంగళవారం తన స్వగృహంలో కన్నుమూశారు. కొంతకాలంగా వయోభారం వల్ల అనారోగ్యంతో ఉన్న ఆమె మరణంతో కడియపులంక గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాజ అభివృద్ధికి, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని గ్రామస్తులు కొనియాడారు. కడియపులంక ప్రాంతంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం కోట్లాది రూపాయల విలువైన భూమిని దానమిచ్చి ఆమె తన గొప్ప దాతృత్వాన్ని చాటుకున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం, దళితవాడలో చర్చి నిర్మాణం, ఆంజనేయ స్వామి ఆలయ ఆదాయం కోసం దుకాణాల నిర్మాణం, పాత రేవు పునరుద్ధరణ వంటి పనులకు ఆమె భారీగా విరాళాలు అందించారు. వడ్డి కింద రామాలయం, వెంకన్న బాబు ఆలయాల అభివృద్ధిలోనూ ఆమె భాగస్వామిగా నిలిచారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో దోసాలమ్మ కాలనీ సమీపంలో అత్యాధునిక ఆసుపత్రి నిర్మాణానికి భూమిని ధారాదత్తం చేయడం ఆమె దయాగుణానికి నిదర్శనం. ఆమె మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు, నర్సరీ రైతులు సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియల్లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు

## అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానిగా నరేంద్ర మోదీ చారిత్రక రికార్డు

న్యూఢిల్లీ,పల్లె వెలుగుమంగళవారం జూన్ 09 :- భారత రాజకీయ చరిత్రలో



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. 2014 మే 26న మొదటిసారిగా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ, నేటితో (జూన్ 9) జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును సమం చేశారు. 1952 మే 13 నుంచి 1964 మే 27 వరకు ఎన్నికైన ప్రధానమంత్రిగా జవహర్‌లాల్ నెహ్రూ 4,398 రోజుల పాటు బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పుడు నరేంద్ర మోదీ అదే సంఖ్యను అధిగమించి, రేపటితో (జూన్ 10) 4,399 రోజుల పదవీ కాలాన్ని పూర్తి చేసుకోనున్నారు. ఈ మైలురాయితో, ఎన్నికైన ప్రధానమంత్రులలో అత్యధిక కాలం పదవిలో కొనసాగిన నేతగా నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించనున్నారు. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అనేక రంగాల్లో పురోగతిని సాధిస్తోందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. సుదీర్ఘకాలం పాటు అత్యున్నత కార్యాలయంలో బాధ్యతలు నిర్వహించిన నాయకుడిగా ఆయన స్థానం భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో ప్రత్యేకంగా నిలుస్తుంది

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై చింతా అనురాధ దిగ్భ్రాంతి



మొగల్లమూరు,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన విషాదకర ప్రమాదంపై అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘోర ప్రమాదంలో కార్మికులు మరణించడం, మరికొందరు తీవ్రంగా గాయపడటం తనను ఎంతగానో కలిచివేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన కార్మికులకు ఆమె ఘన నివాళులు అర్పించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని చింతా అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తూ చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చును ప్రభుత్వమే భరించాలని కోరారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలని ఆమె సూచించారు

# వెన్నుపోటుకు రెండేళ్లు'.

- బ్లాక్ బెలూన్లు ఎగురవేసి, ఫోటో గ్యాలరీతో నిరసన తెలిపిన వైసీపీ నేతలు.
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా హామీలు నెరవేర్చలేదు: వైసీపీ నేతలు.
- ప్రజలకు, రైతులకు, నిరుద్యోగులకు చంద్రబాబు ప్రభుత్వం వెన్నుపోటు పొడిచింది: సద్దల సూర్యనారాయణ రెడ్డి.
- నాడు సొంత మామకు.. నేడు ప్రజలకు వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు అలవాటే: వైకాపా విమర్శలు.
- రాష్ట్రంలో యూరియా, ఎరువులు దొరక్క రైతులు అల్లాడుతున్నారు: వైసీపీ నేతల ఆవేదన.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.




వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఆర్బీకేల ద్వారా రైతులకు అన్ని సౌకర్యాలు అందాయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళు పూర్తయిన సందర్భంగా నంద్యాలలో వైఎస్సార్సీపీ శ్రేణులు నిరసన బాట పట్టాయి. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. 'వెన్నుపోటుకు రెండేళ్లు' పేరిట స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో, అసెంబ్లీ పరిశీలకుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి సమక్షంలో పార్టీ నేతలు నల్ల బెలూన్లను గాల్లోకి ఎగురవేసి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని నేతలు పరిశీలించారు. ఈ నిరసన కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని చంద్రబాబు నాయుడు నెరవేర్చలేదని మండిపడ్డారు. నాడు సొంత మామకే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు.. నేడు ప్రజలకు, నిరుద్యోగులకు, మహిళలకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. రాష్ట్రంలో కనీసం యూరియా, ఎరువులు కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందని, గిట్టుబాటు ధరలు లేక రైతులు నట్టేట మునిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాల (ఆర్.బి.కె) ద్వారా రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతులను, ప్రజలను ఆదుకోకపోతే ప్రభుత్వాలు కూలిపోవడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీసెల్ సెక్రటరీ శంకర్నాయక్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతరాజ్, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివయ్య, మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, నంద్యాల జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టీవి రమణ, వైసీపీ నేతల బొల్లెద్దుల రవికుమార్, నంద్యాల వైసీపీ సెక్రటరీలు శివనాగిరెడ్డి, దేవనగర్ బాష, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు కారురవికుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులను పరిచయం చేసేందుకు,

# లక్ష 'నేమ్ స్టికర్లు' సిద్ధం

అమరావతి,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- మాతృభూమి విముక్తి పోరాటంలో పాల్గొని అపూర్వ త్యాగాలు, అసమాన ధైర్య సాహసాలు







ప్రదర్శిస్తూ ఆంగ్లేయులతో పోరాడిన భారత స్వాతంత్ర్య సమరయోధులను చరిత్రలను ప్రస్తుత తరానికి, ప్రధానంగా నేటి విద్యార్థులకు తెలియజేయుటకు ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహమ్మద్ 'నేమ్ స్టిక్కర్ల' వినూత్న ప్రచారం ప్రారంభించారు. ఈ విషయమై సోమవారం నాడు ఆయనను కలిసిన పత్రికాప్రతినిధులతో నశీర్ మాట్లాడారు. భారత స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రలను విద్యార్థులకు సులువుగా తెలియజెప్పేందుకు, విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాల అట్టల మీద అంటించుకునే 'నేమ్ స్టిక్కర్ల' మాధ్యమాన్ని ఎన్నుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ నేమ్ స్టిక్కర్ల మీద స్వాతంత్ర్య సమరయోధుని రంగుల చిత్రం, ఆయన పేరు, ఆయన జనన-మరణాల వివరాలు, స్వాతంత్ర్య సంగ్రామంలో ఆ యోధుని ప్రత్యేకతను తెలియజేయగల ఏక వాక్య సమాచారంతోపాటు విద్యార్థులు తమ, తమ పాఠశాల వివరాలు పేర్కొనడానికి వీలుగా రూపొందించినట్టు నశీర్ అహ్మద్ వివరించారు. ఈ నేమ్ స్టిక్కర్లను రెండు తెలుగు రాష్ట్రాల లోని వివిధ పాఠశాలల విద్యార్థులకు ఒక్కోక్కరికి ఆరు స్టిక్కర్లు చొప్పున వందలాది పాఠశాలలోని వేలాది విద్యార్థులకు అందజేయనున్నామని ఆయన చెప్పారు. ఈ ఏడాది ఇటు ఆంధ్ర, అటు తెలంగాణా రాష్ట్రాలలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అందించడానికి ఒక లక్ష నేమ్ స్టిక్కర్లను, దాతల, సేవాసంస్థల ఆర్థిక చేయుతతో ముద్రించినట్టు ఆయన తెలిపారు. సహజంగా పాఠశాలల విద్యార్థులు చలనచిత్ర నటులు, క్రికెట్ క్రీడాకారులు, టామ్ అండ్ జెర్రీ, ప్రకృతి దృశ్యాల చిత్రాలతో కూడిన నేమ్ స్టికర్లు వాడటం అలవాటు, అందుకు భిన్నంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలు, క్లుప్తంగా ఆ యోధుల వివరాలను నేమ్ స్టిక్కర్ల మీద పేర్కొనటం వలన ఇటు విద్యార్థులు, విద్యార్థుల ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు కూడా ఆ స్టిక్కర్లు మీద ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలు, వివరాలు చూసే, తెలుసుకునే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. పుస్తకాల మీద విద్యార్థులు వేసుకునే అట్టలు కనీసం నాలుగు నెలపాటు సురక్షితంగా ఉంటాయి కనుక , పుస్తకం తీసినప్పుడల్లా ఇటు విద్యార్థులకు అతి అధ్యాపకులకు స్వాతంత్ర సమరయోధుల చిత్ర పరిచయం అవుతున్నందున, ఆ వివరాలు విద్యార్థుల మస్తిష్కాలలో నిలిచి పోతుందని ఆయన అన్నారు. ఆ కారణంగా ఈ నేమ్ స్టికర్ల ప్రచురణ - పంపిణీ ప్రయోగాన్ని 2018లో ఆరంభించటం జరిగిందని, ఈ ప్రక్రియ ఆశించిన సత్ఫలితాలు సాధించటంతో వివిధ రాష్ట్రాల్లోనీ దాతల, వదాన్యుల, సహాయక సేవాసంస్థల చేయుతలో ఇప్పటి వరకు ఆరు లక్షల నేమ్ స్టిక్కర్లు ముద్రించి దేశంలోని వందాలది పాఠశాలలోని వేలాది విద్యార్థులకు అందజేశామని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం జూన్ 12న రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభం కానున్నందున ఏర్పడిన సమయాభావం వలన లక్ష నేమ్ స్టికర్ల ప్రచురణ - పంపిణీకి పరిమితమయ్యామని ఆయన అన్నారు. ఈసారి మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే వివిధ సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తల, ఉపాధ్యాయుల క్రియాశీలక సహకారంతో నేమ్ స్టిక్కర్ల పంపిణీ కార్యక్రమాన్ని జూన్ చివరి వారంలో పూర్తి చేయనున్నామని ఆయన చెప్పారు. ఈ బృహత్తర కార్యక్రమంలో తమకు ఆర్థికంగా - హార్థికంగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి మాత్రమే కాకుండా ఈ నేమ్ స్టిక్కర్లను విద్యార్థులకు చేరవేతలో సహకరిస్తున్న సేవా సంస్థల కార్యకర్తలు, మిత్రులకు ఈ సందర్భంగా సయ్యద్ నశీర్ అహమ్మద్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

## కిమ్స్ ఫిజియోథెరపీ వైద్యులకు ఎన్టీఆర్ వర్సిటీ రీసెర్చ్ గ్రాంట్



అమలాపురం,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- స్థానిక కిమ్స్ ఫిజియోథెరపీ కళాశాలకు చెందిన ముగ్గురు వైద్యులకు విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ రీసెర్చ్ గ్రాంట్‌ను మంజూరు చేసింది. సిఓపిడి (జుగ్రాణ) వ్యాధిగ్రస్తులలో ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరిచే ఫిజియోథెరపీ విధానాలపై లోతైన పరిశోధన చేసేందుకు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అశోక్ మరియు డాక్టర్ విజేంద్రలకు ఈ గ్రాంట్ దక్కింది. వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వర్సిటీ ఈ నిధులను కేటాయించింది. ఈ అరుదైన ఘనత సాధించిన వైద్యులను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రవివర్మ, డీన్ డాక్టర్ ఆనంద్ ఆచార్య, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డైరెక్టర్ ఎస్ పి రావు మరియు అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పృథ్వి తేజ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పరిశోధన భవిష్యత్తులో శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడే రోగులకు ఎంతో మేలు చేస్తుందని, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఫిజియోథెరపీ రంగంలో ఇటువంటి పరిశోధనలు మరింత జరగాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు

## ఇటుక బట్టీల యజమానులు ప్రభుత్వ

## మార్గదర్శకాలు పాటించాలి, మైనింగ్ ఏడి అశోక్



ఆలమూరు,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- ఇటుక బట్టీల కోసం వినియోగించే మట్టికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలను యజమానులు తప్పనిసరిగా పాటించాలని మైనింగ్ ఏడి అశోక్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీల యజమానులు ఏడాదికి రూ.10 వేల చొప్పున రాయల్టీ ఫీజును ప్రభుత్వానికి చెల్లించాలని తెలిపారు. ఈ నిబంధనను పాటిస్తూ ఆలమూరు యూనియన్ పరిధిలోని 55 బట్టీలు, చొప్పెల్ల యూనియన్ పరిధిలోని 20 బట్టీల యజమానులు నిర్ణీత రుసుమును చెల్లించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. మిగిలిన బట్టీల యజమానులు కూడా జూన్ 15 లోపు రూ.10 వేలు చెల్లించి, సంబంధిత రసీదును తమ బట్టీల వద్ద ఉంచుకోవాలని అశోక్ సూచించారు. రసీదు లేని బట్టీలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ఇటుక బట్టీ యూనియన్ నాయకులు సలాది నాగేశ్వరరావు, వంటిపల్లి సతీష్, చీపురుపల్లి గణేష్, తమలంపూడి కృష్ణారెడ్డి, జగన్నాథ రెడ్డి, నెక్కంటి ప్రసాద్, సూరపరెడ్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## భూ రీ-సర్వేను వేగవంతం చేయండి, కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :- జిల్లాలో భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతుల్లో జనవరి నాటికి పూర్తి చేయాలని కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్, భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతుల భాగస్వామ్యంతో, వారి సమక్షంలోనే భూ సరిహద్దులను నిర్ధారించాలని, ఆధునిక రోవర్ల వినియోగంతో సర్వేను పక్కాగా చేపట్టాలని సూచించారు. రికార్డుల భద్రత కోసం బ్లాక్‌చెయిన్ సాంకేతికతను, పారదర్శకత కోసం డైనమిక్ క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తామని తెలిపారు. ప్రస్తుత నెలలో 8 గ్రామాలు, వచ్చే నెల నాటికి 18 గ్రామాల రీ-సర్వే డేటాను సిద్ధం చేయాలని, రాజోలు, ముమ్మిడివరం, అమలాపురం నియోజకవర్గాల్లో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూములకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటే గ్రామ సభల ద్వారా తక్షణమే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి, డిఆర్ఓ వి సుబ్బారావు, ఆర్డీవోలు జి మమ్మీ, జీవీవీ సత్యనారాయణ, ఏ సరళావతి, అటవీ శాఖ అధికారి ఎం వి ప్రసాద రావు, సర్వే ఏడి కే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా సవరణపై

## అవగాహన పెంచుకోవాలి, ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం,పల్లె వెలుగు మంగళవారం జూన్ 09 :-**

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మంగళవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై ఉదయం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో, సాయంత్రం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన సర్ ( ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంపై ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రధానంగా బూత్ లెవెల్ ఏజెంట్లు అవగాహన పెంచుకోవాలని, "సర్" అనేది ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశమని బూత్ కమిటీ ఇన్చార్జిలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్ల లిస్టులను పరిశీలించి అర్హులైన ఓటర్ల నమోదుపై దృష్టి సారించాలని కోరారు. ప్రతిఒక్క ఓటరు చేత ఫారం-2 సక్రమంగా పూర్తి చేయించి సమర్పించాలన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు తొలగించకుండా చూడాలన్నారు. అర్హులైన ఓటర్లు ఎవరూ ఓటు కోల్పోకుండా చూడాలని, అందుకు బీఎల్ఏలు సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జులు, కో ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, యూనిట్ కో ఇన్చార్జిలు,బూత్ లెవెల్ ఏజెంట్స్ పాల్గొన్నారు